RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



-3లో

పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం



-3లో

ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :204 | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in



'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు.

## ప్రజలకు సుపరిపాలన

# అందిస్తున్నాం

21 నెల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం

జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి

విభజన కన్నా జగన్ వల్లనే ఏపి నష్టపోయింది

'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

బాపట్ల జిల్లా సూరేపల్లిలో పట్టా పుస్తకాలు అందచేత

2లో..

'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు త్వరగా

# పూర్తిచేయాలి

"బ్యారేజీల మరమ్మతులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. వీలైనంత త్వరగా పనులు వేగవంతం చేయాలి. ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలి. ఏజెన్సీలన్నింటినీ అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలి. వర్షాకాలానికి ముందే పరీక్షలు, నమూనాల సేకరణ పూర్తి చేయాలి. సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, నీటిపారుదలశాఖ, డిజైన్ కన్సల్టేషన్స్‌తో బృందం ఏర్పాటు చేయాలి. ప్రతి పనిలో సీడబ్ల్యూసీ సభ్యులు ఉండేలా చూడాలి.

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని 3 బ్యారేజీలకు మరమ్మతులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్ష్ట్ర =వఽఽఎ) ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆయన సూచించారు. కాళేశ్వరం మరమ్మతులపై నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు సమావేశానికి హాజరయ్యారు. బ్యారేజీల మరమ్మతులకు సంబంధించి డిజైన్‌లు, డిసెంబర్‌లోపు చేయాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలి. నిధుల కొరత రానివ్వం.. పనుల్లో జాప్యం జరగడానికి వీల్లేదు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. పనులు ప్రారంభమయ్యాక స్వయంగా వచ్చి పరిశీలిస్తా"అని సీఎం అన్నారు.





2లో..

## పొంగులేటి కాదు..

# పొంగులూటీ

బాంబులు పేలుతాయన్న బాంబులేటి

అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు

క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు

అవసరం లేని గొల్లపల్లి రిజర్వాయర్ ఎందుకు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతను ఎందుకు పూర్తి చేయలే

సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు ప్రశ్న

# వరి కొనుగోలు

## మరో 2 నెలలు పెంచాలి

కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



హైదరాబాద్: వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.ఓ.ఉలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.



2లో..

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా

పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి

మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు.



2లో..

## రేవంత్ కన్నా...

# కెసిఆర్ పాలనే బెటర్

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకున్న కెసిఆర్

తెలంగాణ ఏర్పాటు కెసిఆర్ వల్లనే సాకారమయ్యింది

జాయతీయ స్థాయిలో బిజెపి..రాష్ట్రంలో కెసిఆర్ బెటర్

కాంగ్రెస్ పాలన చూశాక

బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు

మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన

జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు.



2లో..

# కెసిఆర్‌తో కలిసి రాష్ట్రం కోసం పనిచేస్తా

కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం

27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను

మీడియాతో మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆవేదన

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం రాజకీయాల్లో నిఖార్సయిన నేత జీవన్‌రెడ్డిని ప్రశంసించిన కెటిఆర్

జగిత్యాలలో జీవన్‌తో భేటీ

## గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక

# సదుపాయాలు

పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



హైదాబాద్: రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు.



2లో..

భారీగా పోలింగ్ శాతం నమోదు

అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం

## మూడు రాష్ట్రాల్లో

# ముగిసిన పోలింగ్

అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

వనపర్తి: పొంగులేటి కాదు ఆయన బొంబులేటి.. పొంగులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొంగులేటి మాటలు.. నిజాలు దాచి అబద్ధాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏదీ దాటించని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యంగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని



అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో

జరిగిన అవినీతిని

మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుందని. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు.

# రేవంత్ కన్నా...కెసిఆర్ పాలనే బెటర్



జగిత్యాల:రేవంత్ రెడ్డి పాలన కంటే కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను త్వరలోనే బీఆర్‌ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... నష్టపోయిన ప్రతి రైతును గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆదుకుందని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ఆశించిన పాలన రాలేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ పాలన చూసిన తర్వాత కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. జాతీయ స్థాయిలో బీజేపీ బెటర్ అని.. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్ మెరుగైన నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే 13న జగిత్యాలలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరే అవకాశం ఉందని సమాచారం. కేటీఆర్ జగిత్యాలలో జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించనున్నారు. జీవన్ రెడ్డి గతంలో కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా, మంత్రిగా పని చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నుంచి జగిత్యాలకు బయల్దేరారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో కలవనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల శివారులో బీఆర్‌ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలకున్నాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి రానున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది. కాగా, కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు సైతం జీవన్‌రెడ్డి ఇంటికి రానున్నారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించిన అనంతరం ఆయనను పార్టీలోకి లాంఛనంగా కేటీఆర్ ఆహ్వానించనునున్నారు. 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్‌రెడ్డి నలభై మూడేండ్లుగా ఉత్తర తెలంగాణలోనే కీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జీవన్‌రెడ్డి మూడుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2014లో తెలంగాణ అవతరించిన తర్వాత ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన జీవన్‌రెడ్డి 2019లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో ఏకైక కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగారు. జగిత్యాల నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడంతో జీవన్‌రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. జీవన్‌రెడ్డి వర్గానికి ప్రాధాన్యత తగ్గిపోవడం, నామినేటెడ్ పదవుల కోసం ప్రతిపాదించిన వారికి పదవులను ఇవ్వకుండా ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులకు ఇవ్వడం, ప్రధాన

అనుచరుల్లో ఒకరు దారుణహత్యకు గురికావడంతో జీవన్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో జీవన్‌రెడ్డి వర్గానికి చెందిన వారిని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో తీవ్ర ఆవేదనకు లోనైన జీవన్‌రెడ్డి గత నెల 25న కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

జగిత్యాల: ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలలోని నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని కేటీఆర్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్ రెడ్డికి దశాబ్దాలకుపైగా పరస్పర గౌరవం, స్నేహం ఎప్పడి నుంచో ఉంది. రెండు సందర్భాల్లో నా కండ్ల ముందు జరిగినయ్ గుర్తొస్తున్నాయన్నారు. 2014 జూన్ 2న కేసీఆర్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాల్లో వారి మొట్టమొదటి అధికారిక ప్రకటన ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోనే మొదలైంది. ఆ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక ఆడిటోరియంలో మీటింగ్ జరిగింది. జీవన్ రెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ నాయకుడు, ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యులు.. కానీ కేసీఆర్ స్వయంగా ముందు జీవన్ రెడ్డికి మైక్ ఇవ్వండి అని చెప్పివారి మైక్ అందిస్తే వారు నేరుగా అభినందనలు చెప్పి జగిత్యాల ప్రజల తరపున నేను మిమ్మల్ని ఒకటి అడగ దలచుకున్నా.. బోర్నపల్లి గ్రామానికి సంబంధించి ఒక బ్రిడ్జి కావాలని ఒక్క మాట చిన్నగా అడిగారు. అప్పుడే మేం కొత్తగా మంత్రులైనం. కేసీఆర్ ఎట్లా స్పందిస్తరు చూస్తా ఉన్నం. సాధారణంగా చూస్తాం.. పరిశీలిస్తాం. అని చెప్పొచ్చు. జీవన్ రెడ్డి మీదున్న గౌరవం, ప్రేమ ఎట్టాంటిదంటే.. కేసీఆర్ రూ.70 కోట్ల బ్రిడ్జిని అక్కడికక్కడే మంజూరు చేసి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి మంజూరు చేసిన బ్రిడ్జిని ఇచ్చారన్నారు.. 2014 ఎన్నికల ముందు కేసీఆర్ జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. జీవన్ రెడ్డి నిబద్ధత గల నాయకుడు.. కాంగ్రెస్‌లోనే కొనసాగారు. అసెంబ్లీలో ఎప్పుడూ ప్రజా సమస్యల గురించి ముఖ్యంగా రైతుల చాలా గట్టిగా మాట్లాడే నాయకుడు. జగిత్యాల జిల్లాలో నిజాం షుగర్స్ చాలా ముఖ్యమైనదని.. దాన్ని ఖచ్చితంగా తెరిపించాల్సిందేనని విద్యాసాగర్ రావు, జీవన్ రెడ్డి ఇద్దరూ కొట్లాడేవారు. షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపించాల్సిందే.. మేం కూడా మాటిస్తున్నాం. కానీ పక్కనే ఉన్న మహారాష్ట్రలో సహకార వ్యవస్థలో అక్కడి షుగర్ మిల్లులు చాలా బ్రహ్మాండంగా నడుస్తున్నయ్. టెస్కాబ్ చైర్మన్, మాజీ అధ్యక్షుడు రవిందర్ రావు కూడా ఇక్కడే ఉన్నరు. అట్లా కో ఆపరేటివ్ వ్యవస్థను బాగు చేస్తే బాగుంటది జీవన్ రెడ్డి గారు ఒకవేళ మీకు కావాలనుకుంటే ప్రభుత్వం నుంచి రూ.250 నుంచి 300 కోట్లు పెట్టేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నామని.. అవసరమైత మీరే దానికి చైర్మన్‌గా ఉండండి.. అని చెప్పి నిండు శాసనసభలో కేసీఆర్ ఆనాడు జీవన్ రెడ్డిగారికి ఎలాంటి భేషజానికి పోకుండా ఓపెన్‌గా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. అంతకుముందు జగిత్యాల శివారులో బీఆర్‌ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు స్వాగతం పలికాయి. అక్కడి నుంచి బైక్ ర్యాలీతో జీవన్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. కేటీఆర్ రాకతో జీవన్ రెడ్డి నివాసంతో పాటు జగిత్యాల పట్టణం గులాబీమయంగా మారింది.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

హైదరాబాద్‌మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.?

# కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

జజగిత్యాల:తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్‌ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్‌ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్‌ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్‌ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్



న్యూఢిల్లీ: పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది.

తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది.

# వైఎస్ మరణం వేళ ..సిఎం పదవి కోసం ఎత్తులు



అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని

సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు.

అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.ంంంబాబాయిని కిరాతకంగా చంపింది జగన్ కాదా అని మంత్రి నిలదీశారు. తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన విషయం గుర్తులేదా అని ప్రశ్నించారు. పదవి గురించి తప్ప.. జగన్‌కు మరో ఆలోచన లేదని విమర్శించారు. వైఎస్ మృతిలోనూ జగన్ పాత్ర ఉందన్న అనుమానాలున్నాయని తెలిపారు. సైకోకు పదవి ఇస్తే ఎలా ఉంటుందో జగన్ పాలన చూస్తే తెలుస్తుందన్నారు. వైఎస్సార్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని బొత్స సత్యనారాయణనే మాట్లాడారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వైఎస్ గురించి ఎందుకు మాట్లాడుతారు



విశాఖపట్నం: వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు దిగజారి మాట్లాడుతున్నా రని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు ఖండించడానికి తాను మీడియా ముందుకు రాలేదన్నారు. ఆయన వ్యాఖ్యలు అహంకార పూరితంగా ఉన్నాయని బొత్స అభివర్ణించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తనకు మధ్య ఎంతో అనుబంధం ఉందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ గుర్తు చేసుకున్నారు. గురువారం రాజధాని అమరావతిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ విశాఖపట్నంలో స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డిని గుర్తు చేసుకుని బొత్స తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. టీడీపీపై గతంలో మీరు ఏమన్నారో మర్చిపోయారా అంటూ అచ్చెన్నాయుడును ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత.. తాను, తన భార్య పావురాల గుట్టకు వెళ్లామని పేర్కొన్నారు. కావాలంటే రాజధాని అమరావతిపై మాట్లాడండి.. అంతేకానీ ఏమిటి ఈ మాటలు? అంటూ అచ్చెన్నాయుడిని బొత్స నిలదీశారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎందుకు మాట్లాడతారు? అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలు కోసం ఇంత దిగజారుడా.. ఇదేమి రాజకీయం అంటూ సీఎం చంద్రబాబును బొత్స ప్రశ్నించారు. తానెప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు బాధాకరమన్నారు. వైఎస్ మరణంపై అచ్చెన్నాయుడు దిగజారి విమర్శలు చేశారని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స భావోద్వేగానికి గురయ్యారు. వైఎస్‌తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తన మంత్రి పదవితో అచ్చెన్న ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రాజకీయాల్లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. జగన్‌పై రాజకీయ విమర్శలు ఎన్నైనా చేయండని.. వైఎస్ఆర్ మరణం ప్రస్తావన తీసుకురావడం అప్రస్తుతమని తెలిపారు. కావాలంటే పాత వీడియో క్లిప్పింగులు చూసుకోవచ్చన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నాం



బాపట్ల:ప్రజలకు సుపరిపాలన అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చామని..దానిని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఎన్నికల్లో చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని సీఎం విమర్శించారు.గురువారం భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పర్యటించిన సీఎం.. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విభజన కంటే వైసీపీ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మహిళలకు రక్షణ లేదన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయని.. దారిలో పెడుతున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో ప్రజల భూములపై కన్నేశారని.. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని మండిపడ్డారు. 'పట్టా పుస్తకంపై జగన్ ఫొటో వేసుకున్నారు.. ఆస్తి మీది.. ఫొటో ఆయనది' అని విమర్శించారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన పనులు చూసి తనకే మతిపోయిందని సీఎం అన్నారు. నూటికి 90శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతినెలా 9న ఒక ప్రాంతంలో రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని.. జులై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని వెల్లడించారు. 2027 మార్చి నాటికి కోటి 12లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని వెల్లడించారు. ఎవరూ ట్యాంపర్ చేయలేని విధంగా రికార్డులు మారుస్తున్నామని చెప్పారు. రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలను ఎవరూ తారుమారు చేయలేరన్నారు. కరెన్సీకి వాడే టెక్నాలజీని పట్టాదారు పాస్ పుస్తకాలకు వాడామని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేశామని సీఎం తెలిపారు. 22ఏ నుంచి మీ భూములు తొలగిస్తామని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. భూ రిజిస్ట్రేషన్ల పద్ధతిలో కూడా మార్పులు తీసుకొస్తామన్నారు.

# ఒక యుద్ధం..అనేక చేదు అనుభవాలు !



ట్రంప్, నెతన్యాహులు కలిసి ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టడమే కాకుండా ఓ రకంగా చెప్పాలంటే ఫూల్స్‌ను చేశారు. ఇరాన్ వద్ద శుద్ధి చేసిన యురేనియం నిల్వలు ఉన్నాయని ప్రపంచాన్ని నమ్మించారు. అక్కడి నాయకత్వాన్ని మార్చాలని, తద్వారా యురేనియం న్వాదీనం చేసుకుంటామని అనుకున్నారు. కానీ ఈ రెండూ పక్కకు పోయి, ఇప్పుడు హర్మూజ్ జలసంధ తెరిస్తే చాలన్నట్లుగా వ్యవహారానికి దిగారు. ఇరాన్ బిగుసుకుని కొరోచ్చవడంతో హర్మూజ్ జలసంధి వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇరాన్‌ను దారిలోకి తెచ్చుకునేందుకు అనూహ్యంగా పాక్‌ను ట్రంప్ రంగంలోకి దింపారు. ఇరాన్ వద్ద ఉన్న యురేనియం స్వాధీనం చేసుకోవడం.. ఆ దేశంలో ప్రస్తుతం ఉన్న పాలకులను మార్చి తమకు అనుకూలంగా ఉండే వారిని నియమించడం.. అనే రెండు లక్ష్యాలతో అమెరికా, ఇజ్రాయెల్ ఆ దేశంపై యుద్ధాన్ని మొదలుపెట్టాయి. కానీ దాదాపు 40 రోజుల యుద్ధంలో అది నెరవేరలేదు. ఇరా÷– నేత కమేనీ మరణించినా, ఆయన కుమారుడు మరో నేతగా ముందుకు వచ్చారు. అక్కడి ప్రజలు కూడా అమెరికాకు లొంగలేదు. నలభై రోజులు గడిచాక పరిస్థితి చూస్తే.. ఆ రెండు లక్ష్యాలనూ సాధించడంలో ట్రంప్, నెతన్యాహులు పూర్తిగా విఫలమయ్యారనే చెప్పాలి. ప్రపంచం కూడా ఇది గుర్తించింది. వాస్తవంగా చెప్పాలంటే.. రూ.లక్షల కోట్లు ఖర్చు చేసి, వందలాది మంది ప్రాణాలను బలిగొని, ప్రత్యక్షంగా గల్ఫ్ ప్రాంతాన్ని దెబ్బతీయడానికి కారణమయ్యారు. ఇంధన కొరతకు కారణమయ్యారు. పరోక్షంగా,ప్రత్యక్షంగా ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీసారు. ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఇరాన్ క్షిపణులను ప్రయోగించడం.. చెక్కుచెదరని ఆ దేశ రాజకీయ నాయకత్వ సంకల్ప బలానికి, ఆ దేశ సైనిక సామర్థ్యానికి నిదర్శనమని రక్షణ రంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక శక్తిమంతమైన దేశం చిన్నదేశంపై విరుచుకుపడి.. పూర్తిగా ఓడించలేకపోతే, అది ఆ చిన్నదేశం విజయం కిందే పరిగణించాలి. ఆ కోణంలో చూస్తే ఇరాన్‌ను ఈ యుద్ధంలో విజేతగానే చూడాలి. ఎందుకంటే సర్వనాశనం చేస్తామన్న ట్రంప్ తోక ముడిచారనే చెప్పాలి. స్వదేశంలో ట్రంప్ విపరీతమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాగని ఈ యుద్ధంలో ఇరాన్ సంపూర్ణంగా గెలిచిందని కూడా చెప్పలేం. ఎందుకంటే ఇరాన్ భారీగానే నష్టపోయింది. అది కుదురుకోవడానికి మరో దశాబ్దం పట్టవచ్చు. ఎందుకంటే.. ఎంతో మంది ఇరాన్ పౌరులు ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశంలోని మౌలికసదుపాయాలు, చమురు క్షేత్రాలు, పారిశ్రామిక కేంద్రాలు దారుణంగా దెబ్బతిన్నాయి. దేశ అగ్ర నాయకత్వాన్ని ఇరాన్ కోల్పోయింది. ఆ దేశ అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌కన్నా ఎక్కువగా ఈ యుద్ధంలో నష్టపోయింది గల్ఫ్ దేశాలు. యూఏఈ, సౌదీ, కువైత్, ఇరాక్, బహరైన్‌లోని పలు ప్రాంతాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒక్క యూఏఈపైనే ఇరాన్ దాదాపు 520 క్షిపణులు, 2000 కామికాజీ డ్రోన్లను ప్రయోగించింది. దీంతో, యూఏఈకి ఆర్థిక ఇంజన్లు అయిన దుబాయ్, షార్జా వంటివి తీవ్రంగా ప్రభావితమయ్యాయి. దుబాయ్ పర్యాటక, రియల్ ఎస్టేట్ రంగాలు కుప్పకూలాయి. అటు.. సౌదీ వద్దనున్న అత్యాధునిక అమెరికన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్.. ఇరాన్ దాడులను పూర్తిగా అడ్డుకోలేకపోయాయి. ఫలితంగా సౌదీలోని రాస్‌తనూరా వంటి చమురుశుద్ధి కర్మాగారాలు, పలు పారిశ్రామిక ప్రాంతాలు దెబ్బతిన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ కాస్త తగ్గి, చర్చలకు రావడానికి.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేసిన ఈ దాడులు కూడా ఒక కారణం. ఈ యుద్ధం వల్ల అమెరికా ఆర్థికంగా నష్టపోవడమే కాదు. ఆ దేశ పరపతి కూడా పోయింది. ఇకపై అమెరికా సైనికశక్తిని చూసి గతంలో భయపడినట్టుగా ఎవరూ భయపడే పరిస్థితి ఉండదు. ఇకపోతే యుద్ధం జరుగుతుండగా.. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టుబిగించి, రాకపోకలను కట్టడి చేయడంతో ఓ రకంగా చెప్పాంటే ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టాయనే చెప్పాలి. అంతేగాకుండా ఇరాన్ ఎదురుదాడిని కూడా అమెరికా ఊహించి ఉండలేదు. నోటికొచ్చినట్టు మాట్లాడిన ట్రంప్.. ఇప్పుడు ర్యూజ్ ?

జలసంధిని తెరవాలంటూ పదేపదే బెదిరింపులు జారీ చేశారు. అదీ జరగలేదు. యుద్ధం మొదలైనరోజే సుప్రీం లీడర్ ఆయతొల్లా ఖమేనీ చనిపోయినా.. ఆయన కుమారుడు మొజ్తబాకు పట్టంగట్టి ఇరాన్ ఈ యుద్ధాన్ని కొనసాగించింది. కాలక్రమంలో అగ్రనాయకులు ఎందరు మరణించినా.. యుద్ధాన్ని మాత్రం ఆపలేదు! ఓ రకంగా చెప్పాలంటే అమెరికాను సవాల్ చేసింది. ఒక దశలో తన దూకుడుతో అమెరికావిమానవాహక యుద్ధనౌకను సైతం వెనక్కి తగ్గేలా చేసింది. మా మీదకి దాడికి వస్తే.. ఈ ప్రాంతంలో నీ మిత్రదేశాలను నేను దెబ్బతీస్తా అని గల్ఫ్ దేశాలకు ముడిపెట్టి హెచ్చరించింది. దాడులు చేసి అమెరికాను నిలువరించ గలిగేలా ఎదురుదాడులతో బెంబేలు పెట్టింది. అత్యంత శక్తిమంతమైన అమెరికా సైన్యాన్ని, అత్యాధునిక సాంకేతికత కలిగిన ఇజ్రాయెల్‌ను ఎదుర్కొని ఇరాన్ తన ఉనికిని కాపాడుకుంది. బెరుకు లేకుండా యుద్ధం లోకి దిగింది. ఇప్పుడు లెబనాన్‌పై దాడులను ఆపకుంటే ర్యూజ్ తెరిచేది లేదని ఉడుంపట్టు పట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేసి ఉండవచ్చు. కానీ ఇరాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను మాత్రం స్వాధీనం చేసుకోలేకపోయాయి. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇరాన్‌కు గతంలో లేని పట్టు ఇప్పుడు రావడానికి ఈ యుద్ధమే కారణ మైంది. ఇప్పుడా మార్గంలో టోల్ వసూలు ప్రతిపాదన ద్వారా దానిపై శాశ్వత నియంత్రణకు ఇరాన్ ప్రయత్నాలు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టును కొనసాగించి, పూర్తిగా నియంత్రించ గలిగితే.. ఆ దారి గుండా ఎగుమతి, దిగుమతులకు యూఏఈ పూర్తిగా ఇరాన్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

## తాత్కాలిక కాల్పుల విరమణ జరిగినా

వాషింగ్టన్: అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పూర్తిగా ఒప్పందాన్ని అమలు చేసే వరకు అమెరికా సైనిక బలగాలు అక్కడే కొనసాగుతాయని తెలిపారు.

ఇరాన్–అమెరికా మధ్య బుధవారం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ తమ దేశానికి చెందిన యుద్ధ నౌకలు, విమానాలు, సైనికులు, ఆయుధాలు మొదలైనవి ఇరాన్ పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయని ట్రంప్ పేర్కొన్నారు .యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తి స్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు సైనికులు వెనక్కి రారని ట్రంప్ తెలిపారు. ఒకవేళ ఒప్పందాన్ని ఇరాన్ పాటించకపోతే మునుపెన్నడూ చూడని స్థాయిలో విరుచుకుపడతామని హెచ్చరించారు. హోర్ముజ్ జలసంధి మార్గం సురక్షితంగా ఉండాలని, నౌకాయానం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా సైన్యం అక్కడే విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసంఎదురుచూస్తుందన్నారు. మరోవైపు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు భారీగా కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో కనీసం 254 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. 1,100 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ముఖ్యంగా బీరుట్, దక్షిణ లెబనాన్ ప్రాంతాల్లో నష్టం మరింత తీవ్రంగా ఉందని వార్తలు వస్తున్నాయి.

## అవసరం లేని గొల్లపల్లి రిజర్వాయర్ ఎందుకు

వనపర్తి: పాలమూరు వలస జిల్లాగా మారటానికి కాంగ్రెస్ పార్టీనే కారణమని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 80 శాతం పూర్తి చేశామని ఆయన చెప్పారు. మిగిలిన 20 శాతం పనులు చేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండుంటే పాలమూరు జిల్లా ఇప్పటికే పూర్తిస్థాయిలో సస్యశ్యామలం అయ్యేదని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందన్నారు. కానీ, రేవంత్ ప్రభుత్వంలో కాంట్రాక్టులు, కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు పిల్లి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అవసరం లేని గొల్లపల్లి– చీర్కపల్లి రిజర్వాయర్ ఎందుకు నిర్మిస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. జూరాల వద్ద పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టాలని తాను కోరుతున్నట్లు

చెప్పారు. తమ పాలనలో ఈ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని గుర్తు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి గొప్పలు చేసినట్టు కేరళంలో పల్లకీ మోస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కిందని ఆగ్రహించారు. ఇప్పటికే మూడు రైతు బందులు ఎగ్గొట్టారని.. ఏ గ్రామంలోనైనా వంద శాతం రుణమాపీ జరిగిందా? అంటూ ప్రశ్నించారు. నాలుగు విడతల రైతు బందు వచ్చిందని రైతులు చెపితే తన పదవికి రాజీనామా చేస్తానని.. లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామాకు రెడీనా అంటూ సవాల్ విసిరారు. మొక్కజొన్నలు కొనుగోలు చేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వంతో పోరాటం చేసి గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాలకు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టే కేసులకు కార్యకర్తల భయపడాల్సిన పని లేదని.. రెండేళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. ఈసారి అధికారంలోకి వస్తానని సీఎం రేవంత్ పగటి కలలు కంటున్నారని.. ఆయన ఉంటే ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా రాదన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు.

## పోలీస్టేషన్ ను సందర్శించిన సీఐ

**రామసముద్రం,ఏప్రిల్ 09,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల పోలీస్ స్టేషన్ ను గురువారం మదనపల్లి రూరల్ సీఐ రవి నాయక్ సందర్శించారు. పోలీస్ కార్యాలయంలో పలు కేసుల రికార్డ్ లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ద్విచక్రదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షించుకోవాలన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే 1035 జరిమానా విధిస్తామని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లి దండ్రులు పై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎవ్వరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సకాలంలో దగ్గరలో ఉన్నా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించాలని, కేంద్రంప్రభుత్వం ఈ మధ్యనే జీవో మంజూరు చేశారని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వం వారికి ప్రోత్సాకాలు అందించడం జరుగుతుందని ఎక్కువ సార్లు కాపాడిన వ్యక్తులకు ఆవార్డ్ తో సత్కరించడం జరుగుతుందన్నారు.ఇంటర్, పదవ తరగతి పరీక్షల ముగిసిన నేపథ్యంలో తల్లి దండ్రులు పిల్లలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలనిపిల్లలు చెరువులు బావులు దగ్గరకి ఈతకొట్టడానికి వెళ్లే ముందు జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు చెప్పాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల్లో లోతుగా గుంతలు పెట్టారనివాటి లోతుతెలుసుకోవాలని తండ్రులు పిల్లలని ఈతకి తీసికెళ్ళాలన్నారు.

## నల్తూర్ ఇంటిగ్రేడ్ స్కూలు తరలిస్తే రణరంగమే..!



**పటాన్చెరు, ఏప్రిల్ 09,మన సాక్షి:**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో 159 సర్వే నంబర్ మంజూరైన 200 కోట్ల ఇంటిగ్రేడ్ స్కూల్ ని కక్షపూరితంగా కావాలని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పోచారం గ్రామానికి మంజూరు చేయాలని కలెక్టర్ కి రాతపూర్వకంగా ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో మంజూరు చేసిన ఇంటిగ్రేడ్ స్కూల్ ని యధావిధిగా నల్తూరు లోనే ఏర్పాటుకు పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. గతంలో కూడా జిన్నారం మండలానికి తీవ్ర అన్యాయం చేశారని మోడల్ స్కూల్ మండల కేంద్రంలో ఉండాల్సిన మోడల్ స్కూల్ ని బొల్లారం కి తరలించడంలో కొంతమంది నాయకులు వాటాలు పంచుకున్నారని గుర్తు చేశారు.మరి అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలించడం విషయంలో కూడా నాయకులు వాటాలు పంచుకుంటున్నారా అని ప్రశ్నించారు ఏది ఏమైనా ఇంటిగ్రేట్ స్కూల్ కచ్చితంగా డిన్నర్ మున్సిపాలిటీ నల్తూరు గ్రామంలో ఏర్పాటు చేస్తామని అవసరమైతే మా పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి అలాగే మంత్రివర్యులు దామోద రాజనర్సింహా కి ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కలిసి తొందరగా స్కూల్ పనులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ వడ్డే కృష్ణ ,అందూర్ కౌన్సిలర్ పర్వతాలు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాక్‌ను ముందు పెట్టి అమెరికా నాటకం

**ర్యూజ్ తెరుచుకునేలా కాల్పుల విరమణ లెబనాన్‌పై దాడులతో మళ్లీ పీటముడి**

న్యూఢిల్లీ: 40 రోజుల పాటు కొనసాగిన యుద్ధానికి తెర దించుతూ అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో రెండు దేశాల మధ్య రాజీ కుదిరింది. రెండు దేశాల మధ్య రాజీ కుదర్చటాన్ని పాకిస్థాన్ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. తనను తాను శాంతిదూతగా చెప్పుకుంటోంది. ఇలాంటి సమయంలో బ్రిటన్‌కు చెందిన ది ఫైనాన్షియల్ టైమ్స్ న్యూస్ పేపర్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. అమెరికా ఒత్తిడి కారణంగానే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం చేయడానికి ముందుకు వచ్చింది. ఇరాన్, అమెరికాల మధ్య రాజీ కుదిరితే హోర్ముజ్ జలసంధి మళ్లీ తెరుచుకుంటుందని అమెరికా భావించింది. అందుకే ఇరాన్‌ను యుద్ధం ఆపేలా ఒప్పించమని పాకిస్థాన్‌ను కోరింది. గత కొన్ని వారాల నుంచి ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌పై ఒత్తిడి పెంచింది. అమెరికా ఒత్తిడి కారణంగానే బలవంతంగా ఇరాన్‌తో చర్చలకు పాకిస్థాన్ ఒప్పుకుంది. ఎంతో కష్టం మీద ఇరాన్‌ను రాజీకి ఒప్పించింది. అమెరికాకు సంబంధించినంత వరకు పాకిస్థాన్ మధ్యవర్తి కాదు.. ఇరాన్‌తో సంధి చేసుకోవడానికి ఓ మార్గం మాత్రమేనని ది ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఇజ్రాయెల్ కారణంగా అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విఫలం అయ్యేలా ఉంది. ఇజ్రాయెల్ లెబెనాన్‌పై మిస్సైల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మళ్లీ మూసి వేసింది. దీంతో ట్రంప్ ఆగ్రహానికి గురయ్యారు.

# పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

**ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ: అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా–మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# నెతన్యాహూకు స్వదేశంలో తీవ్ర వ్యతిరేకత

**కాల్పుల విరమణ ..రాజకీయ వైఫల్యం**

**ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్ విమర్శలు**

టెలిఅవీవ్: యుద్ధ లక్ష్యాలను సాధించడంలో ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు విఫలమయ్యారని ఇజ్రాయెల్ ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు యైర్ లాపిడ్.. కాల్పుల విరమణ ఒప్పందాన్ని, ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ఆక్షేపించారు. ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని రాజకీయ వైఫల్యంగా అభివర్ణించారు. యుద్ధ లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు తీవ్రంగా విఫలమయ్యారని, ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ భద్రతకు ప్రమాదకరమని యైర్ లాపిడ్ పేర్కొన్నారు. 'మన చరిత్రలో ఇంతటి రాజకీయ విపత్తు ఎన్నడూ జరగలేదు. అహంకారం, నిర్లక్ష్యం, వ్యూహాత్మక ప్రణాళిక లేకపోవడం వల్ల నెతన్యాహు కలిగించిన రాజకీయ, వ్యూహాత్మక నష్టాన్ని పూడ్చడానికి మనకు సంవత్సరాలు పడుతుంది' అని ట్వీట్ చేశారు. సైన్యం తమకు అప్పగించిన పనులన్నీ పూర్తి చేసిందని, ప్రజలు కూడా అద్భుతమైన స్థైర్యాన్ని ప్రదర్శించారని, అయితే నెతన్యాహు రాజకీయంగా, వ్యూహాత్మకంగా విఫలమయ్యారని విమర్శించారు. తాను నిర్దేశిరచుకున్న లక్ష్యాలలో దేనినీ నెతన్యాహు సాధించలేకపోయారన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్మూలించడం లేదా తీవ్రంగా దెబ్బతీయడాన్ని నెతన్యాహు యుద్ధానికి ప్రధాన లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్‌కు అస్తిత్వ ముప్పుగా అభివర్ణించారు. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి సామర్థ్యాలను నిర్వీర్యం చేయాలని, ఇరాన్ పాలనను బలహీనపరచాలని, దాని మిత్ర బృందాల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నెతన్యాహు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో నెతన్యాహు దారుణంగా విఫలమయ్యారని మాజీ ప్రధాని నాఫ్తాలి బెన్నెట్ విమర్శించారు. 'నాయకత్వం మనకు భ్రమలు కల్పించింది. వారి వాగ్దానాలన్నీ ఈ రాత్రి మన మోహం మీదే పేలిపోయాయి' అని బెన్నెట్ ట్వీట్ చేశారు.

# నకిలీ కరెన్సీ నోట్లతో మోసం.. విదేశీయుని అరెస్ట్..!

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ,ఏప్రిల్ 09,మన సాక్షి:



నకిలీ కరెన్సీ నోట్లతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న విదేశీ నిందితుడిని నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. గురువారం నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తిప్పర్తి మండల పరిధిలో నకిలీ రూ:500 రూపాయల నోట్ల ఆకారంలో ఉన్న కాగితాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న గోయిత సౌంగలో అనే విదేశీ నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని మరొక ఎ- వన్ నిందితుడు సల్మాన్ పరారీలో ఉన్నాడని వెల్లడించారు. నిందితుడు సుమారు రెండు సంవత్సరాల క్రితం పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశం నుండి భారతదేశానికి వచ్చి, కొంతకాలం బెంగళూరులో నివసిస్తూ ఆఫ్రికన్ పండ్లు, ఇతర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించాడని తెలిపారు. అనంతరం కొంతమంది విదేశీయులతో కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయాలు పెంచుకుని, వీరు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో మోసాలకు పాల్పడే కుట్ర పన్నారని వివరించారు.నిందితులు వారి పథకంలో బాగంగా ముందుగా అమాయక వ్యక్తులను వాట్సాప్ ద్వారా సంప్రదించి, ఒక లక్ష రూపాయల అసలు కరెన్సీకి బదులుగా ఐదు లక్షల రూపాయల విలువ గల 500 రూపాయల నోట్లను ఇస్తామని నమ్మబలుకుతు బాధితుడు నమ్మకపోతే, నల్లటి రంగు పూసిన 500 రూపాయల నోట్ ప్రత్యేక రసాయనంతో కడిగి నిజమైన నోటుగా మారినట్లు ప్రదర్శన చూపించి మోసం చేస్తారని అన్నారు. ఈనెల 6 న తిప్పర్తి మండలం మల్లేపల్లి వారిగూడెం దాబా వద్ద వంగూరి జానయ్య అనే వ్యక్తిని నిందితుడు మోసం చేసి రూ 1 లక్ష అసలు కరెన్సీ తీసుకుని, 5 లక్షల విలువ గల నోట్ల కట్టగా నమ్మబలికి, పైభాగంలో నాలుగు ఒరిజినల్ 500 నోట్లు చూపించి మిగతా భాగంలో నల్లటి కాగితాలను ఇచ్చాడని తెలిపారు. బాధితుడు ఇంటికి వెళ్లి ఆ కట్టను నిందితుడు ఇచ్చిన రసాయనంతో కడిగి చూడగా దానిలో ఎటువంటి మార్పు లేకపోవడం తో తాను మోసపోయినట్లు తెలుసుకున్నాడన్నారు.తరువాత తన స్నేహితుడు నకరెకంటి అంబేద్కర్ అలియాస్ అభిరామ్ సహాయంతో నిందితుడిని మళ్లీ సంప్రదించి, 2 లక్షలు ఇస్తామని చెప్పి 10 లక్షల విలువ గల నోట్లు కావాలని అడిగా ఈ క్రమంలో ఈనెల 9 న మధ్యాహ్నం 12:30 గంటలకు తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన నిందితుడు గోయిత సౌంగలో ను బాధితుడు, అతని స్నేహితుడు పట్టుకుని పోలీసులకు అప్పగించారని తెలిపారు.నిందితుడి వద్ద నుండి .నాలుగు కట్టల బ్లాక్ కలర్ రూ 500 నోట్ల సైజు కాగితాలు,ఒక రసాయన ద్రావణం,పౌడర్. ఒక రెడీమి కంపెనీ మొబైల్ ఫోన్స్,లుగు ఒరిజినల్ రూ 500 రూపాయల నోట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా అతనిపైన కేసులు నమోదు అయ్యాయని ఈ తరహా నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా లావాదేవీల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు సూచించారు. అనంతరం ఈ కేసును త్వరితగతిన ఛేదించినందుకు గాను నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సి.ఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ వి. శంకర్ వారి సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ

కేతేపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:



కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన, కేతేపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేతేపల్లి తాసిల్దార్ యు. రమాదేవి, ఎంపీడీవో జి.నాగలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, నేటి వరకు ధాన్యం కొనుగోలు వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి త్వరితగతిన మిల్లులకు పంపించాలని, దిగుమతి అయిన దాన్యం ట్రక్ షీట్స్ వెంటనే తెచ్చుకొని, రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించాలని ఆమె నిర్వాహకులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి మట్టి పిల్లలు, తాలు లేకుండా శుభ్రంగా చేసుకొని 17 శాతం తేమ వచ్చేవరకు ఆరబెట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తేమశాతం, తదితర నాణ్యత ప్రమాణాలు జాగ్రత్తగా చూడాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ పర్యవేక్షణ అధికారి వంశీ, కేంద్రం నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

గుర్రంపోడు, ఏప్రిల్ 09,మన సాక్షి :



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఆర్ఐ అమెరికా ప్రధాన కార్యదర్శి నాగులవంచ నరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు,నాగులవంచ పరశురామ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరీ ధనంజయ, సర్పంచులు మారపాక శంకర్, సింగం బాలకృష్ణ, సల్వాది సత్యవతి నగేష్, చెవ్వు రమేష్, మాజీ సర్పంచ్ సల్వాది నగేష్, ఉప సర్పంచ్ ఐతగోని వెంకటేశం,పార్టీ నాయకులు రామగిరి చంద్రశేఖర్ రావు, నాగులవంచ వెంకట శ్రీనివాస్ రావు, సింగం ప్రవీణ్, కామల్ల రాములు, ఐతగోని కృష్ణ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, వల్కి చంటి, కూనూరు సైదిరెడ్డి, నాగులవంచ నాగేశ్వర రావు, జక్కల సైదులు , ఐతరాజ ప్రసాద్, నీరుడు శ్రీను, ఐతరాజు నాగరాజు, పామన గుండ్ల వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,దోటి గణేష్, ఆవుల కృష్ణ, మామిడి నరేష్, ఆవుల కుమార్, బొల్లం నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె చేస్తున్న ఆర్టిసన్స్ ను చర్చలకు పిలవాలి

నల్లగొండ,ఏప్రిల్ 09,మన సాక్షి:




విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె రెండో రోజుగురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని సంగిభావం తెలిపి మాట్లాడుతూ రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిసన్స్ సమ్మె చేస్తున్న ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడం విచారకరమనీ అన్నారు.విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లోమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు.ఈ రెండవ రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీర స్వామీ జెఎసి జిల్లా చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి, జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి పెరిక శేఖర్ వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళి,అద్దంకి వెంకన్న లతీఫ్ విజయ్ ఉమాదేవి నాగమణి రమ్య సతీషు ప్రవీణ్, రమేషు నరసింహ , పవన్ మల్లయ్య, వెంకన్న , ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నందం జిల్లా నాయకులు బాసాని వెంకటయ్య ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు

# 13న బహిరంగ వేలం

రామసముద్రం,ఏప్రిల్ 09,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని శ్రీనివాసపురం రోడ్డులోని స్వర్ణ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీకి చెందిన 2026-27ఆర్థిక సంవత్సరానికి వేలం పాట ఈ నెల 13 న ఉదయం 11గంటలకు వారపు సంత, బస్టాండ్ గేటు, దినసరి మార్కెట్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు సంతకు రూ. 1.10లక్షలు, బస్టాండ్ రూ. లక్ష, మార్కెట్ కు రూ. లక్ష డిపాజిట్ చెల్లించాలి, వేలం పాట దక్కించుకున్న పాటధారుడు వెంటనే మిగతా మొత్తం చెల్లించాలి, పంచాయతీకి బాకీలు లేని వారికే అవకాశం ఉంటుందని పంచాయతీ సెక్రటరీ మునిస్వామి నాయక్ తెలిపారు.

## నేటి నుండి రెండవ దశ జలాలు విడుదల

తుంగతుర్తి,ఏప్రిల్ 09, మన సాక్షి:

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు శ్రీరామ్ సాగర్ జలాలు రెండవ దశ విడుదల చేయడం జరుగుతుందన్నారు.నీటిపారుదల ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈ ఈ సత్యనారాయణ మాట్లాడుతూ సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోకుండా సాగునీటిని సక్రమంగా పొదుపుగా వాడుకొని మీ పంట పొలాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల ఇది లాస్ట్ వారబందిగా నీటిని వారం రోజులపాటు అధికంగా వదులుతామని నీటిపారుదల అధికారులు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కొంతమంది ప్రతిపక్షాలు తాగునీరు రావని వారే కల్పించుకొని నిరసన తెలిపి రాద్ధాంతం చేస్తున్నారని ఇప్పుడు అలాంటిది ఏమీ లేదని అధికారులతో పాటు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి ఇంకా వారం రోజుల గడువును పెంచడం జరిగిందన్నారు.కావున రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరును జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపారు.

## నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నర్రా..!



మిర్యాలగూడ, ఏప్రిల్ 09, మన సాక్షి:

నిరాడంబరానికి నిజాయితీకి విలువల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం నర్రా రాఘవరెడ్డి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ అన్నారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగే నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ లాల్ బావుట సిద్ధాంతాన్ని పు లికిపుచ్చుకొని తాను పనిచేసిన ముంబైలో కార్మిక ఉద్యోగాల్లో ఆయన చురుగ్గా పాల్గొనే వారిని తెలిపారు. 1967లో నకిరేకల్ నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారన్నారు. 1978,1983,1985,1989, 1994 లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల మెప్పును పొందాడని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఉన్న లిఫ్టుల సాధనకు తాగునీటికి స్పెషలు వేసి ఎడమ కాలువ సాధనకు విద్యుద్దీకరణలకు ఆయన విశేష కృషి చేశారన్నారు. ప్రజల విశ్వాసమే రాజకీయ మూలధనమని ఆయన నిరూపించాడని, పదవులు శాశ్వతం కాదని విలువలు ప్రధానమని ఆయన నిరూపించిన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు నాయకులు రవి నాయక్ మంగారెడ్డి లక్ష్మీనారాయణ రామ్మూర్తి పరశురాములు కరీం రామారావు ఐద్వా నాయకురాలు అరుణ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గుర్రంపోడు, ఏప్రిల్ 09,మన సాక్షి :



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొమ్ము చిన్న మల్లేష్ గత నెల 3వ తేదీన అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు. మల్లేష్ కుటుంబానికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముందుకొచ్చారు. గురువారం మల్లేష్ నివాసానికి చేరుకుని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మల్లేష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మల్లేష్ కుటుంబానికి భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుద్దారెడ్డి గూడెం సర్పంచ్ సింగం బాలకృష్ణ, మక్కపల్లి సర్పంచ్ అందుగుల శ్రీనయ్య, నాయకులు ఐతగోని కృష్ణ, ఆవుల కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పాశం గోపాల్ రెడ్డి గారు చేసిన ఈ ఆర్థిక సహాయం పట్ల స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మినికిలో నూతన ఆలయ నిర్మాణం

శ్రీ భక్తాఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట



రామసముద్రం,ఏప్రిల్ 09,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో నూతన ఆలయాన్ని పచ్చని తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం కనులు పండువగా గ్రామస్థులు ఆధ్వర్యంలో జరిగింది. రెండు రోజులు పాటు జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు కులశేఖర్ బటర్ అర్చకుల బృందం అనిల్ స్వామి,ఎంబాడీ బాబు స్వామి, శ్రీనివాస్ ఆచార్,శివ స్వామి బుధవారం, గురువారం వేద మంత్రాలతో గణపతిపూజ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం అంకురార్పణ, వాస్తుపూజ,వాస్తుహోమం గోపుర కళశస్థాపన కళశారాధన, హోమాలు,గర్తపూజ బింబస్థాపన నిర్వహించి బ్రహ్మ ముహూర్తంలో విగ్రహప్రతిష్టించారు, ఆలయ పునః ప్రతిష్టకు గ్రామస్థులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు చుట్టు పక్కల గ్రామస్థులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు. రెండు రోజులు పాటు ఆలయం వద్ద మినికి గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్యవైశ్య మహిళలు కుటుంబ సభ్యులు స్వామి వారి భక్తి పాటలు ఆలపించి ప్రసాధాలు వితరణ చేశారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ



నర్సింహులపేట,ఏప్రిల్ 09,మన సాక్షి:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ గురువారం రోజున నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలలో అవగాహన,చైతన్యం కల్పిస్తూ రెండు మండలాల ఫ్రంట్ లైన్ వర్కర్స్ అందరికీ హేచ్ఐవి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఎయిడ్స్ వ్యాధి కలిగిన రోగులను ప్రేమతో ఆదరించాలని,ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదని - అంటించుకునే వ్యాధని", సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్ వరకు హేచ్ఐవి వ్యాధిపై నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారము ఏర్పాటు చేసి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు,హెల్త్ సూపర్వైజర్లు బీమానాయక్, మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శరత్ బాబు,హెల్త్ అసిస్టెంట్ చలపతిరావు,శ్రీనివాసులు సత్యనారాయణ,నర్సింగ్ ఆఫీసర్స్ స్వప్న,రాణి,స్వర్ణ ఆశాలు ధనమ్మ, వెన్నెల పుష్పనీల,విమల, శోభారాణి స్వరూప,స్వర్ణలత పాల్గొన్నారు.

## మినికి శ్రీభక్తఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



రామసముద్రం, ఏప్రిల్ 09,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీభక్తఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు మదనపల్లి నియోజకవర్గ వై యస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ గ్రామ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సందర్భంగా గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీభక్తాఆంజనేయస్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ స్వామి వేద మంత్రాలతో ఆశీర్వాదాములతో దీవించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,వి. ఎస్ రెడ్డి రఘుపతి రెడ్డి,కేశవరెడ్డి, ఎంపిపి రమణారెడ్డి,స్టేట్ వైసీపీ జనరల్ సెక్రటరీ గెవన్న,జమున సుబ్బారెడ్డి,వాసుదేవరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శ్రీధర్ రెడ్డి రమణప్ప, రెడ్డెప్ప,వైసీపీ నియోజకవర్గనాయకులు తిమ్మయ్య, పురాండ్లపల్లె ఈశ్వర్ రెడ్డి,సుజ్ఞాన మూర్తి రాధారెడ్డి, తిమ్మారెడ్డి,దర్శన్ గౌడ్ రెడ్డివీరే గౌడ్ సర్దార్ బాషా, ముక్తార్ అహ్మద్, గొల్లపల్లె నాగరాజ, ఆంజి, వై. రాజు బిన్ని, రామాంజులు, చాకల సుబ్రహ్మణ్యం,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు మేలు జరిగే విధంగా చూడాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 09,మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్బలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఏర్పాటు చేశామని , జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2--3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్, అధికారులు పిఎసిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం

**తుంగతుర్తి,ఏప్రిల్ 09, మన సాక్షి:**




తుంగతుర్తి మండల పరిధిలోని శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవాలయం వద్ద పలు గ్రామాల భక్తులు ఈ హిందూ సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేసిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీనారాయణ స్వామీజీ మాట్లాడుతూ హిందూ సమాజం పట్ల గౌరవం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకితభావం సేవ గుణం వంటి వాటిని వికసింప చేసేందుకు మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమంలో మనం కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆధారంగా గత రెండు రోజుల నుండి మన మండలంలో పలు గ్రామాల భక్తులు హిందూ సాంప్రదాయాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రతి దేవాలయంలోనూ మన హిందువులే హిందూ ధర్మాన్ని కాపాడుకుంటూ భక్తి భావాలతో పెంపొందించుకోవాలని భక్తులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు బండారు దయాకర్ తల్లాడ కేదారి గుజ్జ సురేష్ ఎనగందుల గిరి పులి పంపుల సైదులు ఎల్లబోయిన శ్రీకాంత్ బొంకూర్ నాగయ్య కారంపూడి మధు ఉప్పల నాగమల్లు గుడుపూరి శ్రీనివాసరావు ఆగారావ్. పెండం రామ్మూర్తి పోలవరపు సంతోష్ ఓరుగంటి సుభాష్ పలు గ్రామాల హిందూ భక్తులంతా పాల్గొన్నారు.

# నర్రా రాఘవరెడ్డికీ ఘన నివాళి

**అర్వపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



కమ్యూనిస్టు పార్టీ లో నిజాయితీ నిబద్ధతగా, ఓటమి ఎరుగని నాయకుడు నర్రా రాఘవరెడ్డి ఆశయాలను, కొనసాగిస్తామని నాగారం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. గురువారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో నర్ర రాఘవరెడ్డి 11వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీకి నిస్వార్ధంగా సేవలు చూసిన మహనీయులు వారి సేవలను ఎప్పటికీ మర్చిపోలేమనీ అన్నారు.

# క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు



**అర్వపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**

మారుమూల గ్రామాలలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఆ వ్యాధిని లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి మనమందరం సహకరించాలని అర్వపల్లి వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. మధుమేహం ఉన్న 15 మందిని పరీక్షలు నిర్వహిం చినట్టు తెలిపారు. అనుమానం ఉన్నవారు ఆశా కార్యకర్తల సహకార ంతో పరీక్షలు నిర్వహించి కొనీ మందులు రెగ్యులర్గా వాడితే వ్యాధి నియమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్, టి బి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య గౌడ్, హెల్త్ అసిస్టెంట్ గిరిజ ఆశా కార్యకర్త గంట జయమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతుల మేలుకే కొనుగోలు కేంద్రాలు

**పెన్ పహాడ్ ఏప్రిల్ 09,మన సాక్షి:**



రైతుల మేలుకే ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం, మాచారం, ధర్మాపురం, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తాసిల్దార్ జి రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని తాము పడించిన ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మెడిమలుపు దామోదర్ రెడ్డి, ఏవో అనిల్ కుమార్, ఏపిఎం దాసరి అంజయ్య, ఎంపీఓ రాజేశ్వర్, ఏఈఓ లు మురళి, ప్రణయ్, సీసీలు వెంకన్న, పద్మావతి, నాయకులు అని రెడ్డి వెంకట్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు అమలపురి నాగయ్య, ఇటికాల శ్రీను, నారాయణ ప్రవీణ్ రెడ్డి, భూక్య రాథోడ్. తారా వత్తు రవీందర్, షేక్ జాన్ మియా, గాయం సురేందర్ రెడ్డి, దొంగరి దివ్య, సంఘమందం అధ్యక్షురాలు నరిశెట్టి అన్న మేరి, ధనలక్ష్మి, జాన్వియా పేరం నర్సమ్మ, వివో ఏలు దాసరి ధనలక్ష్మి, పి జయమ్మ, సుజాత, వివిధ గ్రామాల సంఘం సభ్యురాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# వాయిల సింగవరం రిజర్వాయర్ నుండి అక్రమంగా నీళ్లు తొలగింపు



**అనంతగిరి, ఏప్రిల్ 09,మన సాక్షి:**

అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామ రిజర్వాయర్ నుండి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెరువు కట్ట మరియు అలుగు వద్ద నిర్మించినటువంటి షట్టర్లు సుమారు 5 అడుగుల మేర పైకి లేపి రిజర్వాయర్ నుండి అక్రమంగా నీరు బయటికి వదులుచున్నారు ఈ చెరువు సామర్థ్యం సుమారు 14 అడుగులు గాను ఇప్పటివరకు 4 అడుగుల నీరు క్రిందకు వదిలినారు ఈ చెరువులో నీరు ఉండటం వలన సుమారు ఒక 15 20 గ్రామాల వారికి ఎండాకాలం భూగర్భ జలాలు నీటి కొరత లేకుండా ఉంటుంది కానీ కొంతమంది నీరుని అక్రమంగా క్రిందకు వదలడం వలన చెరువు మొత్తం కూడా ఖాళీ అయ్యే పరిస్థితి వచ్చింది ఇలా జరిగితే ఎండాకాలంలో పశువులకు మరియు బావులలో నీళ్లు లేక నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది ఇప్పటికైనా సంబంధిత ఎన్ఎస్పి అధికారులు వెంటనే మేల్కొని వాయిల సింగవరం ఊర చెరువు పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అక్రమంగా నీళ్లు తొలగిస్తున్న వారిపై చట్ట పరమైనచర్యలు తీసుకోవాలని వచ్చే మందు వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలని చెరువులో నీటిని తొలగించడం వలన 20 గ్రామాల వారికి బావులకు నీరు అందక మంచినీటి సమస్య ఉత్పన్నం అవుతుందని ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తున్నారు

# పరెడ్డిగూడెంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**గరిడేపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో అభివృద్ధికార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో, నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కల్యాణ లక్ష్మి పథకం ద్వారా చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కేతపల్లి నరసయ్య కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందించారు. లబ్ధిదారులు, కేతపల్లి పావని అమరారపు సైదులుకి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నరసయ్య మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఇలాంటి సంక్షేమ పథకాలు సమాజంలో ఆర్థిక భారం తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ మేకల మల్లారెడ్డి, వార్డ్ నెంబర్ ఇంజమూరి పున్నం తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు

**అర్వపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియాగాంధీ పాత్ర మర్చిపోలేని ద నీ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కి అండదండగా నిలిచిన తుంగతుర్తి నియోజకవర్గం, అర్వపల్లి మండల ప్రజలను, ఎప్పటికీ మర్చిపోలేని అన్నారు. కొత్తగా గెలిచిన సర్పంచులు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం, పార్టీ కలిసి పని చేస్తేనే అభివృద్ధి పలాలు కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటీ నర్సయ్య, రైతు కమిషన్ డైరెక్టర్ చెవిటి వెంకన్న యాదవ్, అర్వపల్లి సర్పంచ్, చల్లంచర్ల విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, కాసర్లపాడు సర్పంచ్ మంచాల రామ్మూర్తి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భైరబోయిన మహారాజ్ ముదిరాజ్. పాల్గొన్నారు

# 11న పూలే జయంతికి సెలవు ప్రకటించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09, మన సాక్షి:**

ఈనెల 11న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతికి పాఠశాలలకు సెలవుదినంగా ప్రకటించాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ కోరారు. ఈ సందర్భంగా నల్గొండలో ఆయన మాట్లాడుతూ సెలవు సాధ్యం కానీ పక్షంలో నల్గొండలో అధికారికంగా జరిగే కార్యక్రమంలో పాల్గొనే ఉద్యోగులకి ఓడి సౌకర్యం కల్పించాలని కోరారు. పూలే జయంతిని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందకుమార్ కొండ శంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే,అంబేద్కర్ జన జాతర కరపత్రం ఆవిష్కరణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09, మన సాక్షి:**



ఈనెల 19న నల్లగొండలో జరగనున్న పూలే--అంబేద్కర్ జన జాతర కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని మిర్యాలగూడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేముడాల పరశురాములు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి 78 సంవత్సరాలు, భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడైనా అణగారిన వర్గాలపై అన్యాయం జరిగినప్పుడు కేవీపీఎస్ ముందుండి పోరాడుతుందని, రాజీ లేని పోరాటాల ద్వారా సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యమని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నిలిచే ప్రతి ఒక్కరూ, అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. నల్లగొండలో ఈనెల 19న జరగనున్న జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డబ్బింగ్‌కార్ మల్లేశం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్,సిఐటియు నాయకులు మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ప్రజానాట్య మండలి డివిజన్ అధ్యక్షులు పోలే నాగేష్, జిల్లా నాయకులు పుట్టల సైదులు, నాగిరెడ్డి, కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, పాష తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి..!

**వెల్దండ,ఏప్రిల్ 09,మన సాక్షి:**



ఉద్యోగంలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని డీఎస్పీ సైరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. వెల్దండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న.. కౌసల్యకు ఏఎస్సైగా పదోన్నతి పొందారు. గురువారం డీఎస్పీ తన కార్యాలయంలో కౌశల్యకు స్టార్స్ అలంకరించి అభినందించారు. ఆయన వెంట వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి,ఎస్సై కురుమూర్తిలు ఉన్నారు.

# నూతన నయాబ్ తహసీల్దార్ కు శుభాకాంక్షలు..!

**మేడ్చల్,ఏప్రిల్ 09,మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ నూతన నయాబ్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన భిక్షంకు స్థానిక మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా నాయబ్ తహసీల్దార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి, రెవెన్యూ సమస్యల పరిష్కారం, అలాగే మౌలిక వసతుల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. అంతే కాకుండా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# 12న ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**రామసముద్రం,ఏప్రిల్ 09,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్ని పల్లె సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 12 న నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ తెలిపారు. మొత్తం 154 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, అభ్యర్థులు ఆన్ లైన్ లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకుని పరీక్షకు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ సూచించారు.

# ఘనంగా ఎన్ఎస్ యూఐ ఆవిర్భావ వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 09,మన సాక్షి :**



ఉప్పల్ నియోజకవర్గం ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు బండిరాల కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ఎస్ యూఐ 56వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గురువారం 19 వ డివిజన్ హెచ్ బి కాలనీ లో ని ఇందిరా గాంధీ చౌక్ దగ్గర ఎన్ఎస్ యూఐ జెండాను ఎన్ఎస్ యూఐ నేతలు ఎగారావేశారు. అదేవిధంగా బండిరాల కిషోర్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ , మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సురేష్ , సీనియర్ కాంగ్రెస్ లీడర్ ముదిగొండ లింగస్వామి , జానీ , నిక్కీ , హెచ్ బి కాలనీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్ , చర్లపల్లి ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ క్రాంతి గారు, ఎన్ఎస్ యూఐ నాయకులు సాయతేజ, తరుణ్, ఆకాష్, సుమన్, కిరణ్, మోషిన్, రాహుల్, సోను, కృష్ణ, నవీన్, నరేష్, ప్రసాద్, ప్రవీణ్, సంతోష్, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని,ఏప్రిల్ 09,మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్ ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వేంకట స్వామి ఆదేశాల మేరకు 56వ ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా నాయకులు బైరిమల్ల దుర్గాప్రసాద్ , మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో స్థానిక రీగల్ షూ మార్ట్ వద్ద ఎన్ ఎస్ యు ఐ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిపారపు శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ సీనియర్ నాయకులు ఎం. డి యాకుబ్ , కార్పొరేటర్లు ఎం. డి. ముస్తఫా , గట్ల రమేష్ , ధూళికట్ట సతీష్ ,సీనియర్ నాయకులు సింహాచలం, యాద వెంకట రమణ , పూసల శ్రీనివాస్, అరుణ్, శాంతి, ప్రశాంత, శ్రవణ్ , కేశవ్ , ప్రవీణ్ ,వాసు ,జోన్స్ , రిక్కీ ,జాయ్ , చరణ్ ,దినేష్ ,శ్రీమాన్ బాబు ,రోహిత్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## నూతన రేషన్ షాప్ ప్రారంభం



**వెల్దండ,ఏప్రిల్ 09,మన సాక్షి:**

వెల్దండ మండల పరిధిలోని పలుగు తండా లో నూతనంగా నిర్మించిన రేషన్ షాప్‌ను సర్పంచ్ రమేష్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్ మరి ఉప సర్పంచ్ అనిత పంతు తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు.ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన ఈ రేషన్ షాప్ ద్వారా ఇకపై లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాటల్లో కాదు పనుల్లో అభివృద్ధి చూపిస్తున్న నాయకుడు రమేష్ అని గ్రామస్తులు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బక్య నాయక్ గారు, వార్డ్ సభ్యులు వెంకటయ్య, శాంతి అంజ్య, భీమా, సంతోష్ ,గమ్య, మాజీ వార్డ్ సభ్యులు లాలు, శంకర్, నాయక్ బీక్కు , గ్రామ పెద్దలు ధర్మ నాయక్, కిష్ట, జైపాల్, లచ్య, సేవ్య , యువకులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగూర్ నీటి విడుదలకు మంత్రి హామీ

**కొల్చారం, ఏప్రిల్ 09,మన సాక్షి:**



సచివాలయంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. 0.3 టిఎంసి నీటిని వెంటనే సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్ట కు విడుదల చేయాలని మంత్రి ని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రితో మాట్లాడి నీటి విడుదల చేయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ ఒక్క తడితో కొల్చారం మండలంలోని రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలియపరుస్తూ ఒక రిక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్, చిన్న ఘన్పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, చిన్న గణపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజ బోయిన అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర శేఖర్,నాయికోటి రమేష్ పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తను వేరు చేయాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 9, మన సాక్షి :**

మిర్యాలగూడలోని డంపింగ్ యార్డ్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ సందర్శించారు.మున్సిపల్ అధికారులు వార్డు కౌన్సిలర్లతో కలిసి డంపింగ్ యార్డ్ నిర్వహణను పరిశీలిస్తూ, తడి చెత్త, పొడి చెత్త ఇతర వ్యర్థాల వేరు చేసే విధానాన్ని తనిఖీ చేశారు.పరిశుభ్రత పరిరక్షణలో భాగంగా వ్యర్థాల సరైన నిర్వహణపై అధికారులకు సూచనలు అందిస్తూ, మున్సిపాలిటీ పరిధిలో శుభ్రత మరింత మెరుగుపర్చాలని ఆదేశించారు.

## పురవీధుల్లో ఊరేగిన శ్రీసీతారాములు వారు..!



**రామసముద్రం,ఏప్రిల్ 09,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మినికి గ్రామంలో గురువారం శ్రీ సీతారామ లక్ష్మన ఆంజనేయ వారు పుష్పపల్లకి పై ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ అనిల్ స్వామి, బాబు స్వామి స్వామివారికి ఉదయం అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి తీర్థప్రసాధాలు అందజేశారు ఈ సందర్బంగా రాత్రి గ్రామపెద్దలు గ్రామ ప్రజలు బెంగళూరు నుండి వివిధ రకాల పుష్పాలు తెప్పించి పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి, పుష్పపల్లకిలో స్వామిని కొలువుదీర్చి పురవీధులలో డప్పువాయిద్యాలు భానసంచాలు, పిల్లనగ్రోవి నడుమ స్వామి వారు శ్రీ రామ నామస్మరణలతో ఊరేగింపు చేశారు. మహిళలు భక్తిశ్రద్దలతో స్వామి వారికి మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి కాక బెంగళూరు, చెన్నై నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.పుష్పపల్లకిని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు మినికి గ్రామస్థులు అన్నదాన కార్యక్రమలు నిర్వహించారు. ఈవేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పుష్పపల్లకి ఊరేగింపు వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై హృషికేశవరెడ్డి పోలీస్ సిబ్బంది తో బందో బస్తె నిర్వహించారు.

# ఆరోగ్య రాజంపేటే మా లక్ష్యం

### ప్రతి నెల ఉచిత వైద్య శిబిరం

**రామసముద్రం ఏప్రిల్ 09,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా ఆరోగ్య రాజంపేటే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి వైద్యం అందించే లక్ష్యంతో ఇకనుంచి ప్రతి నెల ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.గురువారం స్థానిక నియోజకవర్గ కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలో అందించేందుకు రేడియేంట్ వరల్డ్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదిన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని,ప్రజలకు రవాణా సౌకర్యాలు కూడా కల్పిస్తామన్నారు. అంతేకాకుండా వైద్య శిబిరం భోజన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు.ఆయన మాట్లాడుతూ యువత ద్వారా అనేక సాఫ్ట్వేర్ కంపెనీల సహకారంతో రాజంపేటలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక జాబ్ మేళాలను ప్రతినెల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రేవూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ



**నాచారం,ఏప్రిల్ 09,మన సాక్షి:**

మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహ ఆవిష్కరణ వాల్ పోస్టర్ ను జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధా కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. నాచారం లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయం లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ 10 వ తేదీన జవహర్ నగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ లో జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరణ చేస్తున్నట్లు తెల్లారు. ఈకార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఏప్రిల్ 11 వ తేదీన జేఏసీ ఆధ్వర్యం జ్యోతి రావు పూలే జయంతిని బిఎస్ఏ ఆఫీస్ లో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుదాని సాధనందం, భావన గౌడ్, కర్ణెకంటి జోసెఫ్, టేకి రాజశేఖర్, గద్ద యుగంధర్, కనుకు, బండ రామ్నార్సరయ్య, కనుకుంట్ల విజయ్ కుమార్, బూడిద గణేష్ గౌడ్, గుజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడ్కల్ రేణుక ఎల్లమ్మ జాతరలో కుస్తీమే సవాల్..!



**కంగ్టి , ఏప్రిల్ 09,మన సాక్షి :-**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో గురువారం సాయంత్రం అట్టహాసంగా కుస్తీ పోటీలు జరిగాయి.రేణుక ఎల్లమ్మ జాతర అనాదిగా వస్తున్న సాంప్రదాయ ఆచారాల ప్రకారంగా గ్రామస్తుల సహకారంతో స్థానిక ఎల్లమ్మ గుడి సమీపంలోని ఆవరణలో కుస్తీ పోటీలను నిర్వహించారు.

**అబ్బాయితో తలపడి గెలిచిన అమ్మాయి:**

మహా జాతరలో కుస్తీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. రసవత్తరంగా జరిగిన ఈ పోటీల్లో అబ్బాయితో పోటీపడి అమ్మాయి గెలిచి బౌరా అనిపించింది. స్థానిక ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న ఈ పోటీల్లో పక్కనే ఉన్న మహారాష్ట్ర తండాకు చెందిన దేవి.. యువకుడితో పోటీ పడి ఓడించింది.కర్ణాటక మహారాష్ట్ర నుంచి మల్ల యోధులు మలయుద్ధ పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన వారికి ఐదు తులాల వెండి కడియం గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎలిచల సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి,సుభాన్ రావు పాటిల్ , శ్యామ్ రావు పాటిల్, గోపాల్ రావు పాటిల్,మాజీ సర్పంచ్ పండరీనాథ్ రావు, మాజీ ఎంపీపీ పండరి నాయక్ , మాజీ ఎంపీటీసీలు బాలప్ప, విట్టల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కోట దత్తు సెట్, హన్మంత్ రెడ్డి, ఆంజనేయులు,మనోహర్, బ్రహ్మానందరెడ్డి, సత్యనారాయణ, నరేందర్, కృష్ణారెడ్డి,వీరేశం, మారుతి, చాకలి అంబయ్య, రమేష్ గౌడ్,పండరి, నారాగౌడ్, మేతిరి సాయ గౌడ్, మేతిరి మల్ల గౌడ్,మేతిరి సుదర్శన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్సిఐ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎంపిక

**మిర్యాలగూడ, ఏప్రిల్ 09, మన సాక్షి:**



ఎఫ్సిఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నాన్ డీపిఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో పాల్గొని మాట్లాడారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియూసి కృషి చేస్తుందని చెప్పారు.హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.కార్మికులకు అండగా ఐఎన్టియూసి ఉండి పోరాడుతుందని తెలిపారు. అనంతరం ఐఎన్టియూసి హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఫ్సిఐ నాన్ డీపిఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి.విజయ్, ఉపాధ్యక్షులుగా డి. రాందాస్, ప్రధాన కార్యదర్శిగా ఎం.పాండు, కోశాధికారిగా ఎం.బాలోజీ, కార్యదర్శిగా సైదులు, సహాయ కార్యదర్శిగా రమేష్, ప్రచార కార్యదర్శిగా నాగు లను ఎన్నుకోగా గౌరవ సలహాదారుడిగా అంబటి సోమయ్య, ముఖ్య సలహాదారుగా సజ్జల రవీందర్ రెడ్డి,సలహాదారుగా పరికే వెంకటేశ్వర్లు,సునీత భీమ్లా నాయక్ కు వ్యవహరించనున్నారు.

## జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్‌కు శంకుస్థాపన

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09,మన సాక్షి:**



కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం ఎమ్మెల్యే గాంధీ, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా,డి ఎం హెచ్ ఓ,రాజేంద్రనగర్ ఆర్డిఓ,వెంకట్ రెడ్డి,తహసీల్దార్ మహిపాల్ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.అనంతరంవారు మాట్లాడుతూ ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి వస్తే, ఐటీ కారిడార్‌లోని ప్రజలకు, ప్రమాద బాధితులకు వేగవంతమైన నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందుతాయని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాసోల్ గ్రామాన్ని సందర్శించిన ఐసిడిఎస్ అధికారులు

**కంగ్టి, ఏప్రిల్ 09, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కంగ్టి మండల సెక్టార్ రాసోల్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ వసంతకుమారి పై కొంతమంది గ్రామస్తులు దాడి చేసిన సంఘటనకు సంబంధించి విచారణ చేపట్టారు.ఈ ఘటనలో కొంతమంది గ్రామస్తులు అంగన్వాడీ టీచర్‌ను తిడుతూ చెట్టుకు కట్టేసి దాడి చేసినట్లు సమాచారం అందడంతో, ఈ విషయంపై జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలితా కుమారి ఆదేశాలతో ఖేడ్ ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్, సుజాత, సూపర్వైజర్ బి సుజాత సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు.విచారణలో భాగంగా జరిగిన ప్రాథమిక పరిశీలనలో అంగన్వాడీ టీచర్‌కు ఈ సంఘటనతో ప్రత్యక్ష సంబంధం లేదని తేలింది. గ్రామస్తులు ఆమె భర్త ప్రభాకరరావుకు సంబంధించిన కొన్ని ఆర్థిక లావాదేవీలు హెచ్బిఎన్ ఫైనాన్స్ కారణంగా ఈ దాడి చేసినట్లు గుర్తించబడింది.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు, పూర్తి స్థాయి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే బాధితురాలిపై దాడి చేసిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది.తదుపరి విచారణ అనంతరం అంగన్వాడీ టీచర్‌కు వ్యక్తిగత ప్రమేయం ఏమీ లేకపోయినా, అన్యాయంగా ఆమెపై దాడి చేసినట్లు అధికారులు నిర్ధారించారని వారు స్పష్టం చేశారు.ఈ ఘటనపై పూర్తి వివరాలను, సమాచారాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేశారు.

# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకై అవగాహన కల్పించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 09,మన సాక్షి:**




ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమంలో 4వ రోజు ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమం లో భాగంగా రెడ్డి రన్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యాపేట వద్ద జెండా ఊపి ప్రారంభించి, స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సూర్యాపేట వరకు అనుసరించారు.ర్యాలీ సందర్భంగా "ఎయిడ్స్‌పై అవగాహన -- జీవన రక్షణ", "సురక్షిత జీవితం -- ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్రజలకు సందేశాలు అందించారు. బ్యానర్లు, పాంప్లెట్ల ద్వారా వ్యాధి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు.తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై సరైన అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తి విధానాలైన రక్త మార్పిడి, సూదులు సిరంజీలు, తల్లి నుండి పిల్లకు సోకకుండా గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా హెచ్ ఐ వి పరీక్షలు చేసుకోవాలని సమాజానికి తెలియజేయడం, ఈ విషయాల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు విస్తృతముగా అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తి నివారించవలెనని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డా.పెండెం వెంకట రమణ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటూ వ్యాధికాకున్నా, అంటించుకునే వ్యాధి అని అసురక్షిత లైంగిక సంబంధాల వలన సంక్రమించే అవకాశం వున్నదని, నిరోద్ లను వాడుకోవాలని, వ్యాధి వ్యాప్తి నివారణ కొరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించ బడుతున్నవని, సూర్యాపేట, హుజూర్ నగర్ సబ్ జైల్ లో గల ఖైదీ లకు ఆర్ట్ , హెచ్ ఐ వి, హెచ్ బి -- బి , టీబీ పరీక్షలు నిర్వహించటం జరుగుతున్నదని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట యందు ట్రాన్స్ జెండర్ లకు ప్రత్యేక వైద్య నిపుణులు డా,,గురు రాజ్ నేతృత్వంలో 52 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగినదని, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిక్షణార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశామని అన్నారు.ఈ కారక్రమశీలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్మన్‌గా ఎండి షఫీ ఉల్లా, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంతరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో డా,,చంద్ర శేఖర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు నాజియా, శ్రీశైలం, శ్రావణి, ఆర్ట్ మెడికల్ ఆఫీసర్, డా,, శాంత కుమార్,అమూల్య, ప్రణీత్, వాసవి, వార్డ్ కౌన్సిలర్లు రాజేశ్, ఈద ప్రవీణ్, మాణిక్యం అరుణ, ఎస్ఓ పి వీరయ్య, డిప్యూటీ డిఇఎంఓ సంజీవ్ రెడ్డి మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకే 5జి స్మార్ట్ ఫోన్లు

**చింతపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరుగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్( ఐ సి డి ఎస్ ) శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్లను ప్రజా ప్రతినిధులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నదని తెలిపారు. ఈ ఫోన్లలో పోషణ ట్రాకర్,బాల సంజీవిని యాప్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ వివరాలు, సేవల అమలు స్థితిని అంగన్వాడీ టీచర్లు నేరుగా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమం డిజిటల్‌గా నమోదు కావడం వల్ల పనితీరులో నాణ్యత పెరగడంతో పాటు ప్రభుత్వానికి తక్షణ సమాచారం అందుతుందని, దీని ద్వారా సేవలలో జవాబుదారీతనం మరింత మెరుగుపడుతుందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ శాఖ అధికారిని ఆర్.సక్కుబాయి స్థానిక సర్పంచ్ కాసారం శ్వేతా శ్రీనివాస్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు, మంజుల , విజయలక్ష్మి,ప్రసన్న, సుగుణ,అంజమ్మ,వైష్ణవి, వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు , మండలంలోని పలు గ్రామాల సర్పంచులు , వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**గరిడేపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**




లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన ఎంపి పి ఎస్ పొనుగోడు పాఠశాలలో, ఐదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, స్టేషనరీ సామగ్రి మరియు పెన్నులు క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ ఆర్థిక సహకారం తో ఈరోజు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కందిబండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించడం లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులుచెవ్వవెంకటరెడ్డి,ఉపాధ్యాయులు బసవకోటేశ్వర రావు,సందీప్ ఉపాధ్యబృదం ,తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**శాలిగౌరారం,ఏప్రిల్ 09,మన సాక్షి:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని వీధిలైట్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన లూజ్ లైన్ల సమస్యలను విద్యుత్ అధికారులు, సిబ్బంది పరిష్కరించారు.గ్రామ సర్పంచ్ అన్నెబోయిన పుష్ప–సుధాకర్, ఉప సర్పంచ్ కప్పల పవిత్ర,వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు, కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కరెంటు సమస్యలన్నింటినీ పరిష్కరించారు.గ్రామంలో నెలకొన్న వీధిలైట్ల సమస్యతో పాటు లూజ్‌గా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజల ముంగిటకే కార్పొరేట్ సంస్థలు రావడం శుభప్రదం

**సూర్యాపేట,ఏప్రిల్ 09,మన సాక్షి:**




కార్పోరేట్ సంస్థలు ప్రజల ముంగిటకే రావడం అభినంద నియమని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సౌత్ ఇండియా పెయింట్స్ షో రూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచములో కార్పోరేట్ సంస్థలు మారు మూల ప్రాంతాలలో ఏర్పాటుచేసి ప్రజలకు చేరువ అవుతున్నాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గృహ నిర్మాణములను ఆకర్ష నియమైన రీతిలో నిర్మి0చుటకు సౌత్ ఇండియా కంపెనీ వివిధ కలర్స్ అందుబాటులోకి తీసుక రావడం శుభప్రదం అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కౌన్సిలర్లు నాగుల వాసు, కొండపల్లి దిలీప్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత నర్రా రాఘవరెడ్డికి ఘన నివాళులు

**కేతేపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**




నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం ప్రముఖ నేత నర్రా రాఘవరెడ్డి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి నీతి, నిజాయితీ, నిబద్ధతతో మచ్చలేని మహానేతగా నిలిచారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు పేర్కొన్నారు. కేతేపల్లిమండల కేంద్రంలోని ఎన్ ఎస్ ఆర్. భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 11వ వర్ధంతి కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అవినీతి మరక అంటకుండా నిత్యం ప్రజల పక్షాన పోరాడిన నాయకుడు నర్రా రాఘవరెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి లూర్దు మారయ్య, మండల కమిటీ సభ్యులు కోట లింగయ్య, లకపక రాజు, నకిరేకల్ మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, చౌగోని నాగయ్య,వంగూరి ఎంకన్న, పెరిక మల్లయ్య,పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలోనే ప్రభుత్వ మద్దతు ధర

**శాలిగౌరారం,ఏప్రిల్ 09,మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ప్రభుత్వ మద్దతు ధర ఉంటుందని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, ఊట్కూరు సర్పంచ్ శీలం అనిత శంకర్,శాలిలింగోటం సర్పంచ్ వంగూరి కవిత–వెంకన్న అన్నారు. గురువారం ఊట్కూరు గ్రామం లో ఐ కే పి,శాలిలింగోటం గ్రామంలో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ వంగూరి కవిత–వెంకన్న సీఈవో నిమ్మల ఆంజనేయులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం ను తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఝాన్సీ, ఊట్కూరు ఉపసర్పంచ్ రంగు రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రామచంద్రయ్య,చామల వెంకట రమణా రెడ్డి,బోడ అరుణ్ కుమార్, బ్యాంక్ సిబ్బంది కర్నాటి శంకర్, నిమ్మల నరేష్, నాయకులు పాక బాలయ్య, పాక వీరయ్య, ఆకుల శ్రీను, తోట్ల పుల్లయ్య, లోడే సత్తయ్య, పాక రాములు,వేముల నరేష్,చిత్తలూరి రామలింగయ్య, అర్రురి శంకరయ్య, మాదగోని అంజయ్య కుర్ర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి చలివేంద్రం ప్రారంభోత్సవం

**నల్లగొండ ఏప్రిల్ 09,మన సాక్షి:**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ సత్య సాయి సేవ సమితి నల్లగొండ వారి ఆధ్వర్యంలో గురువారం స్థానిక హైదరాబాద్ రోడ్డు తిరుమల టాకీస్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆ డివిజన్ కార్పొరేటర్ నవీన్ కుమార్, ఎంఆర్ఎఫ్ టైర్స్ డీలర్ యాదగిరి,ఆపిల్ కంప్యూటర్ అధినేత వెంకటరెడ్డి, సత్యసాయి సేవా సమితి నల్గొండ కన్వీనర్ పున్న విశ్వేశ్వర్లు, కలిసి లాంఛనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే బాటసారులకు ప్రయాణికులకు వాహనదారులకు చల్లటి మంచినీరు మజ్జిగ అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భక్తులు గోవిందు బాలరాజు,కొరివి తుకారాం,కృష్ణ బాబు, సందీప్ రెడ్డి, కే శ్రీనివాస్, జగదీష్, నరసింహ, శివకుమార్, ముషం శోభ,ఇడుకుల రాజ్యలక్ష్మి, కంచర్ల విజయ రెడ్డి,యు దేవి, కవిత రాజేశ్వరి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యం అందించాలి

**అర్వపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



నిరంతరం ప్రజాసేవకు పనిచేస్తూ తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులందరికి కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం అందించాలని సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని కాసర్ల పహాడ్ గ్రామమున నవతెలంగాణ విలేకరి మచ్చ నరసయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మాట్లాడారు. జర్నలిస్టులు అనేక ఒత్తిడి లకు గురి కావడంతో అనేక రకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. అధికార పార్టీ ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన వెంటనే మర్చిపోతున్నట్లు తెలిపారు. మచ్చ నర్సయ్యకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,సిపిఎం మండల కార్యదర్శి వాజ్జ శ్రీనివాస్ యాదవ్, శిగ వెంకన్న, పాల్గొన్నారు

# ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ..!

**సూర్యాపేట,ఏప్రిల్ 09,మన సాక్షి:**



వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, సూచనలు పాటించాలని ,వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించాలి అవగాహన కల్పించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులను ఎస్పి నరసింహ ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృశ్య పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నటువంటి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాట్లకు సంభందించి కొత్త బస్టాండ్ వద్ద సంబంధిత అధికారులతో కలిసి ఎస్పి పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో రహదారులపై ఉన్న ట్రాఫిక్ రద్దీని, రోడ్ల వెంబడి నిర్వహిస్తున్న వ్యాపార సముదాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాట్ల పనులను వేగంగా పూర్తి చేయాలని, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించేలా ప్రజలను వాహనదారులను ముందస్తుగా అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఉన్నారు.

# పిల్లల ఆరోగ్య రక్షణే..పోషణ మాస లక్ష్యం

**గరిడేపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



ప్రభుత్వం పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని,పిల్లలను ఆరోగ్యకరంగా ఉంచాలనే సంకల్పంతోనే ప్రతి సంవత్సరం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోపరుచుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ పి రేవతి కోరారు.హుజూర్నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లిఖిత ఆదేశాల మేరకు గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించినారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**చింతపల్లి, ఏప్రిల్ 09,మన సాక్షి:**



వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ఎలాంటి మంచినీటి కొరత లేకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు,ముందస్తు ప్రణాళికలతో పని చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మండల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో బాధ్యతలు చేపట్టిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉండి తమ తమ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి మౌలిక వసతులు మరియు ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించాలని సూచించారు. పంచాయతీ ఆదాయం మరియు బడ్జెట్‌కు అనుగుణంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ్ రెడ్డి, ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ విజయ లక్ష్మి, ఐ సి డి ఎస్ అధికారిని ,సక్కు బాయ్,ఎంపీవో ఇందుజా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుసి,ఏ ఈ వివిధ గ్రామాల సర్పంచులు, అన్ని విభాగల అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**వెల్దండ ఏప్రిల్ 09,మన సాక్షి:**



వెల్దండ మండల భారత రాష్ట్ర సమితి మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ప్రకటించడం జరిగింది. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన పుట్ట రాంరెడ్డితో పాటు నూతన పార్టీ కార్యవర్గంలో ఎన్నికైన కానుగుల జోగయ్య, ముక్తాల శేఖర్, కొమ్ము నాగయ్య, మల్కేడి కొండల్ లను కొట్ర మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, నాయకులు వెంకటయ్య, పోలే అశోక్, నాగిళ్ల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి.. 7 గురి పై కేసు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**



నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్‌పాడు గ్రామంలో గురువారం పేకాట ఆడు తున్న వారిపై రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 4,330 నగదు, 04 సెల్ ఫోన్లు, 02 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు. ఈ ఘటనపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# వరిసాగు రైతులకు విజ్ఞప్తి..!

**ఆమనగల్లు ఏప్రిల్ 09, మన సాక్షి:**

ఆమనగల్లు మండలంలో వరి సాగు చేసిన రైతులకు తెలియజేయునది ఏప్రిల్ పది రోజుల్లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం కాబోతుందని పి శ్రీనివాస్ గౌడ్ వ్యసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.కాబట్టి వరి సాగు చేసిన రైతులు మళ్లీ ఒకసారి మీ గ్రామ పరిధిని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీరు సాగు చేసిన విస్తీర్ణానికి ఆన్లైన్లో ఎంట్రీ ఉన్నదో లేదో చెక్ చేసుకోగలరని దీనికి కేవలం రెండు రోజుల వ్యవధి ఉన్నది తరువాత కొనుగోలు కేంద్రానికి వరిని తీసుకువచ్చి నప్పుడు ఆన్లైన్లో వరి విస్తీర్ణం ఎంట్రీ లేకపోతే వరి ధాన్యము కొనుగోలు జరపబడవు ఇది గమనించి రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించగలరని తెలిపారు.వరి సాగు రైతులు సంప్రదించ వలసిన అధికారుల నంబర్లు బాలకృష్ణ ఆమనగల్లు ఏఈఓ 6305920207, మీనాక్షి ఏఈఓ రాంనుంతలా,6305920210 భూదేవి ఏఈఓ ఆకుతోట పల్లి 6305920208, ప్రభావవతి ఏఈఓ పోలేపల్లి 6305920209 సంప్రదించ వలసినదిగా పి శ్రీనివాస్ గౌడ్ వ్యసాయ అధికారి తెలిపారు.

# పరిహారం అందక ముందే సర్వేనా..!

- పోలీసులను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**వెల్దండ ఏప్రిల్ 09,మన సాక్షి :**



నాగర్ కర్నూల్ జిల్లా మండలం అజిలాపూర్ గ్రామంలో ఢిల్లీ ఎత్తిపోతల పథకం జలాశయం నిర్మాణంలో భాగంగా చెట్ల లెక్కింపులకు వచ్చిన అటవీశాఖ అధికారులను, పోలీసులను భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జాఫర్ సాదిక్,సీఐ రఘువీర్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం సిబ్బంది జరిగింది. దీంతో ఏకధాటిగా వచ్చిన రైతులు తమకు ఎలాంటి పరిహారం అందక ముందే సర్వే చేయడం సమంజసం కాదని భూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పరిహారం అంది న తర్వాతే పనులు చేపట్టాలంటూ రైతులు డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు కేవలం చెట్ల నీకు మాత్రమే చేపడుతామని, అటవీ పోలీసులు సముదాయించేందుకు ప్రయత్నించినా వారు వినలేదు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులు, భూ నిర్వాసితుల మధ్య వాగ్వాదం జరిగింది.అనంతరం గ్రామ సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులు మా పొలాల్లో సర్వే నిర్వహించొద్దని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు.

## విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె కొనసాగింపు




**కూకట్‌పల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**

విద్యుత్ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకొని ఉధృతంగా కొనసాగుతోంది.రాష్ట్రంలోని అన్ని డివిజన్లలో కార్మికులు భారీ సంఖ్యలో సమ్మెలో పాల్గొంటూ తమ డిమాండ్ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ప్రస్తుత విద్యుత్ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్ర సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అయితే ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలు అమలు కాలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు పలు మార్లు ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, సంస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను విస్మరించడం అన్యాయమని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాల్లో 100 శాతం మంది కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# నైపుణ్యం ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

## - ఎంపీ డికే అరుణ

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**



గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసి వారి సత్తాను ప్రపంచానికి చాటే ఉద్దేశ్యంతోనే ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో ప్రధాని సంసద్ ఖేల్ ఉత్సవాలను బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి,బి.కొండయ్య,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఖేల్ ఉత్సవాల కన్వీనర్ జనార్ధన్, జిల్లా కన్వీనర్ డోకూరు తిరుపతి రెడ్డి లతో కలిసి ఘనంగా ప్రారంబించారు. అనంతరం జరిగిన సభలో ఎంపీ డి కే అరుణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యాక దేశ క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. ప్రధాని ప్రోత్సాహంతో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. దాంతో గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు ఎందరో ఉన్నారని వారిని వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేయడం కోసమే దేశవ్యాప్తంగా క్రీడలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యం చాటాలని కోరారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ నైపుణ్యం క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి కౌన్సిలర్లు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ విధుల నుండి ఆర్పీల రాజీనామా



**గోదావరిఖని,ఏప్రిల్ 09,మన సాక్షి:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న బూత్ లెవెల్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆర్పి లు తాము బిఎల్ ఓ విధుల నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు గురువారం రామగుండం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. 2016 సంవత్సరంలో అంగన్వాడి టీచర్లు బిఎల్ఓ బాధ్యతల నుండి తప్పుకోవడంతో ఆర్పీలకు బి ఎల్ ఓ గా అదనపు విధులు అప్పగించడం జరిగిందని తెలిపారు. గతంలో తమకు సమీప ప్రాంతంలోనే విధులు కేటాయించగా ప్రస్తుతం దూర ప్రాంతాల్లో విధులు అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే చోట పది సంవత్సరాలుగా పనిచేసిన తమరు ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంతో ప్రయాణవేయాలు అధికమవుతున్నాయని తెలిపారు. తమకు వస్తున్న గౌరవ వేతనం ప్రయాణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని పేర్కొన్నారు. బి ఎల్ ఓ గా విధులు నిర్వహించడం సాధ్యం కావడం లేదని, తమ్మునికి ఆర్థిక శారీగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ నేపథ్యంలో బాధ్యతలను స్వచ్ఛందంగా తప్పుకున్నట్లు పేర్కొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ కార్యదర్శికి సన్మానం



**వెల్దండ,ఏప్రిల్ 09,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించిన నూతన డిసిసి నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గంలో మండలానికి చెందిన బాణావత్ శంకర్ నాయక్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. దీంతో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ నాయక్ , శ్రీను నాయక్, మున్నా నాయక్, వినోద్ నాయక్, సురేష్ నాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ వీ ఎంలు భద్ర పరిచిన గోదాము పటిష్ట భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. సీసీ కెమెరాల,భద్రతా, పోలీసుల బందోబస్తు ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈ వీ ఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే గురువారం నెలవారి తనిఖీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ, రాణిదేవి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**వెల్దండ,ఏప్రిల్ 09,మన సాక్షి:**



వెల్దండ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఎంపీడీ ఈసం కృష్ణయ్య గురువారం సందర్శించి కనీస వసతులు ఏర్పాటు చేస్తున్న వివరాలు క్షేత్ర సహాయకుడు, టిఏ లను అడిగి తెలుసుకోవడం జరిగింది. పెద్ద గ్రామం అయినందున కూలీలు కూడా ఎక్కువ సంఖ్యలో వచ్చునట్లు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, మేట్ కు సూచనలు చేయడం జరిగింది. అనంతరం కొట్ర గ్రామ పంచాయతీని సందర్శించి నర్సరీ నిర్వహణను, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి ఒక్కొక్కరి అభిప్రాయం తెలుసుకోవడం, త్వరగా ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసుకొనుటకు సూచనలు చేయడం, గృహప్రవేశాలు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారుల ఇండ్లను సందర్శించి అన్నిపనులు పూర్తి చేసుకొనుటకు సూచనలు చేయడం జరిగింది. అలాగే ఆ గ్రామ నర్సరీని సందర్శించి గ్రామంలో ఎక్కువ మందిని పనిలో పెట్టుటకు మేటి మరియు పంచాయతీ కార్యదర్శికి సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీవో ఈశ్వర్ జీ, పల్లవి, హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులు గిరి గౌడ్ ,భాస్కర్ మంజుల, చెన్నయ్య మేట్స్ పాల్గొనడం జరిగింది.

## దొంగ ఓట్ల నిర్మూలన కోసం బీ.ఆర్.ఎస్ శ్రేణులు పని చేయాలి

**గోదావరిఖని,ఏప్రిల్ 09,మన సాక్షి:**



రాష్ట్రవ్యాప్తంగా దొంగ ఓట్ల నిర్మూలన బీ.ఆర్.ఎస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న విధానాలకు రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ గురువారం జరిగిన విస్తృత స్థాయిసమావేశం ఆయన మాట్లాడుతూ... ఒక్క ఓటు దుర్వినియోగం అయినా ఆయా అభ్యర్థుల భవితవ్యమే మారుతుందని అన్నారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కౌశిక హరి నడిపెల్లి మురళీధర్ రావు మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ కార్పోరేటర్లు మేకల సమ్మయ్య యాదవ్ మేకల శారదా కరక పద్మ శ్రీనివాస్ రెడ్డి తోకల రమేష్ గుర్రం ముత్యాలు నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ మెతుకు దేవరాజు, జెవి. రాజు, నూతి తిరుపతి, చెలుకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి ఇరుగురాళ్ల శ్రావన్ కోలుగూరి సాయి కుమార్ (చింటూ) పిల్లి రమేష్ గౌస్ బాబా కిరన్ జీ విరాలాల్ బుర్రి వెంకటేష్ కొడి రామకృష్ణ గుంపుల లక్ష్మి గుర్రం పద్మ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్ఎస్యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవం

**ఆమనగల్లు,ఏప్రిల్ 09,మన సాక్షి:**



ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్ అధ్వర్యంలో ఎన్ఎస్యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,మున్సిపాలిటీ చైర్మన్ పత్యా నాయక్ మాట్లాడుతు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎన్ఎస్యుఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు జగన్,కడ్తాల్ మండల్ అధ్యక్షుడు బిచ్య నాయక్, చెగురి వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం, కృష్ణ నాయక్,ప్రసాద్, అలీం,నసీర్, షాబోదిన్,కండె సాయి, కాలే మలయ్య,మహేష్, అబేద్,సలీం, పవన్,లక్ష్మణ్,లు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన

**కూకట్ పల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**



సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించిందని. ఈ సందర్భంగా సిఐ తిమ్మప్ప స్వయంగా రోడ్డుపైకి దిగి హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి, వారి ప్రాణ రక్షణలో హెల్మెట్ ఎంత కీలకమో వివరించారు. హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ సరిగా పెట్టుకోని వారికి కూడా సరైన జాగ్రత్తలు సూచించారు. పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేస్తూ, నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను అభినందించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిపారు. అదేవిధంగా పాదాచారుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తూ, సిగ్నల్ వద్ద ఎరుపు దీపం వెలిగినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా ఆగి, పాదాచారులు రహదారి దాటే వరకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సిఐ తిమ్మప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# 10 కోట్లతో గోదాం నిర్మాణానికి భూమి పూజ

**తుంగతుర్తి,ఏప్రిల్ 09, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పెల్లి గ్రామంలోని శివార్లలో రైతుల కోసం చేపట్టిన గోదాముల నిర్మాణం ప్రభుత్వం చేపట్టినట్లు వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మండల అన్నారు గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామ శివారులో గల 10 కోట్ల వ్యయంతో నూతన గిడ్డంగులు ఏర్పాటు కార్యక్రమంలో భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో అడ్డగూడూరు కేంద్రంలో నూతనంగా పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయమన్నాడు తెలిపారు. నియోజకవర్గానికి అదనంగా 2000. వేలనూతన ఇందిరమ్మ ఇండ్లు ఉచిత మహాలక్ష్మి పథకం 500 కే గ్యాస్ కనెక్షన్ సన్న బియ్యం పంపిణీ పేద ప్రజల గుండెల్లో అభివృద్ధి పథకాలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు అదేవిధంగా మద్దిరాల నూతనకల్ మండలాల నడుమ నూతనంగా జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సౌకర్యార్థంగా నూతన జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయుటకు నా సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా గ్రామానికి నూతన గిడ్డంగుల నిర్మాణం రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.దీనితో రానున్న రోజుల్లో ఉపాధి అవకాశాలు మెరుగు పడనున్నట్లు తెలిపారు ఎక్కడ అభివృద్ధి అవకాశం

ఉన్న తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య రైతు సంక్షేమ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద చార్యులు మాజీ కే సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు వెలుగుపల్లి సర్పంచ్ పలు గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మహిళా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూల్స్ సాధించే వరకు ఉద్యమం ఆగదు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**



తెలంగాణలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు శాశ్వత ఉద్యో గులతో సమానంగా ఏపీఎ స్.ఈబి. రూల్స్ వర్తించేవ రకు ఉద్యమం విరమించేది లేదని 1104 యూనియన్ నారాయణపేట సర్కిల్ ప్రచార కార్యదర్శి జె.వెంక టేష్ , లక్ష్మీకాంత్ గురువారం రెండవ రోజు సమ్మెలో పాల్గొని స్పష్టం చేశారు .గత ముప్పై ఏళ్ల నుండి విద్యుత్ శాఖ ను నమ్ముకొని విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం వారి పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజ న్ కార్మికులకు జీవితంలో వ్యత్యాసం వహించడం ప్రభుత్వం వారి పట్ల తీరని అన్యాయం చేస్తుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులకు ప్రత్యేక జీ.వో ను తీసుకు వచ్చి , ఒకే సంస్థలో రెండు జీవోలు అమల వుతున్నది కేవలం ఈ విద్యుత్ శాఖలో మాత్రమేనని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం

వల్ల కార్మికులకు గొడ్డలిపెట్టుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆందోళన ఉధృతంలో భాగంగా నిర్వహించే వంటా వార్పు కార్యక్రమంలో పెద్ద ఎత్తున తరలి రావాలని 1104 యూనియన్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి జే.వెంకటేష్ కోరారు. రెండో రోజు సమ్మెలో నారాయణపేట సర్కిల్ అధ్యక్షుడు గోవింద్ రాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు,327 మహమ్మద్, కే.ఎల్ శ్రీనివాస్,ఎస్ సి ఎస్టీ వెంకటన్న, గోవింద్,దేవన్న,టివి జే ఏ సి చైర్మెన్ నర్సింలు,జిల్లా కన్వీనర్ దిల్ దార్,రమేష్, బాలరాజు, లక్ష్మి కాంత్,వినోద్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదు..!

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**

ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు “ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు” విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.



మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారు. అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారు.ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుంది, ఆలస్యం తగ్గుతుంది, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తగ్గుతుంది.ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. నారాయణపేట జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

# దళారుల నుండి రైతులను కాపాడేందుకే కొనుగోలు కేంద్రాలు



**చింతపల్లి,ఏప్రిల్ 09,మన సాక్షి:**

దళారుల భారీ నుండి రైతులను కాపాడేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ...రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు సౌకర్యం కల్పించాలన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యంఅన్నారు.రైతులు అష్టకష్టాలు పడి పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించడంతో పాటు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా మేము చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ లో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పి ఏ సి ఎస్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారిని ఏవో శ్రవణ్ కుమారి, తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో సుజాత, స్థానిక సర్పంచ్ కాసారం శ్వేతా శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ సస్పెండ్

**గోదావరిఖని,ఏప్రిల్ 09,మన సాక్షి:**

రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, క్రమశిక్షణ ఉల్లంఘించిన అంగన్‌వాడీ టీచర్ స్వర్ణలత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగ్ల మల్యాల స్వర్ణలత తన పై అధికారుల పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఇలాంటి ప్రవర్తన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమని ప్రాథమిక విచారణలో తేలిందని, ఉన్నతాధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి సదరు అంగన్‌వాడీ టీచర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ ఆదేశాలు సదరు టీచర్‌పై పూర్తిస్థాయి విచారణ

పూర్తయ్యి, తదుపరి చర్యలు తీసుకునేంత వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, క్రమశిక్షణ తప్పినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తోటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం

**ఆమనగల్లు,ఏప్రిల్ 09,మన సాక్షి:**



తమతో కలిసి చదువుకొని ఆటపాటల్లో తమతో కలిసి మెలసి తిరిగిన తమ స్నేహితుల కుటుంబాలు ఆపదలో ఉండటం వారిని కలిచి వేసింది. స్నేహితురాలు కుటుంబం బాగా ఉండటం కోసం ఆదుకోవాలని వారంతా భావించారు. ఒకరికొకరు ఫోన్లు చేసుకొని ఆర్థిక సహాయం చేయడానికి అంతా కలిసి ముందుకు వచ్చారు.స్నేహితురాలు జ్యోతి కుటుంబానికి 30.000 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జి యు పి ఎస్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న స్నేహితురాలు జ్యోతి భర్త అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం ఢీకొని ఇటీవలే మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు జ్యోతి కుటుంబానికి రూ.30.000 వేల రూపాయలు అందజేశారు. ఆపద సమయంలో ఉన్న స్నేహితురాలి కుటుంబాలను పూర్వ విద్యార్థులు ఆదుకోవడం పట్ల పట్టణ ప్రజలు అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయుడు, ఆనంద్, బిక్షపతి, శేఖర్, రాంబాబు, ఆఫ్సర్, వెంకన్న, శమంతా, సుగుణ, రజిత, అండాలు, మహేశ్వరి, వెంకటమ్మ, వెంకటేశ్వరి, సంతోష, లలిత, జయమ్మ, నిర్మల, సువర్ణ, సరిత, బౌరమ్మ,యాదమ్మ శారదా, ఇమ్రాన్, రేణుక ఉన్నారు.

# నేడు జోగిపేట సిద్ధివినాయక టౌన్‌షిప్‌కు మాధవానందస్వామి రాక

**అందోలు, ఏప్రిల్ 09, మన సాక్షి:**



జోగిపేటలోని సిద్ధివినాయక టౌన్‌షిప్‌లో జరిగే శ్రీ గురుపాదుకా పూజా మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రంతో పాటు టీటీడీ ప్రసాదాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహకు నా జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు ముదిరాజ్ అందజేసారు. గురువారం హైద్రాబాద్‌లోని మినిష్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసారు. శుక్రవారం ఈ కార్యక్రమంలో మాధవానందస్వామి పాదుకా పూజా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మంత్రి దామోదర్‌ను శాలువాతో సత్కరించారు. ఏప్రిల్ నెలాఖరులో సిద్ధివినాయక వెంచర్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని చిట్టిబాబు మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..!

**వేములపల్లి, ఏప్రిల్ 09, మన సాక్షి:**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ ఎలికంటి భరత్ అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో సల్కునూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం కార్యదర్శి వాకిటి నరేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు క్రమ పద్ధతులు ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కాంటాలు వేసుకోవాలని సూచించారు. సహకార సంఘం సిబ్బంది,హమాలి కార్మికులు రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు కేంద్రాన్ని సమన్వయంతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంట స్వాతి నరసయ్య వార్డు సభ్యులు లకుడు

సందీప్ జగన్ సతీష్ మాజీ సహకార సంఘం డైరెక్టర్ పల్లభిక్షం,పేరాల రామలింగారావు, కంకణాల సైదిరెడ్డి, సబ్బు లింగారెడ్డి,సంధినేని శ్రీనివాస్ రావు, చలపతిరావు,జానకి రెడ్డి,వెంకట్ రెడ్డి,సహకార సంఘం సిబ్బంది ముక్కా వెంకన్న,కొండ సాయి,హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో వార్డులో కుక్కల బెడద నివారించండి..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 09, మన సాక్షి :**



నారాయణపేట మున్సిపాలిటీలోని 3వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గురువారం వార్డు కాన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కమిషనర్ నర్సయ్య ను కలిసి విన్నవించారు.ప్రధానంగా వార్డులో కుక్కల బెడద చాలా ఉందని కుక్కలు ఎప్పుడూ ఎవరిమీద దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు.వార్డు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కుక్కలను నివారించి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.అలాగే లింగయ్య గుడి వద్ద కల్వర్టు గుంట పడి నెలలు గడుస్తున్న మరమ్మతు చేయడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.రోడ్డు గుంటపడడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని ఆ రోడ్డు గుండా ఆలయానికి, పాఠశాలకు వెళ్ళే జన సంచారం ఎక్కువగా ఉందని అన్నారు. అందువల్ల వెంటనే మరమ్మతు చేయాలని కోరారు.అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారని కౌన్సిలర్ నారాయణమ్మ తెలిపారు.

# విద్యుత్ వైర్లకు అల్లుకున్న తీగలు.. పొంచి ఉన్న ప్రమాదం


**వెల్దండ ఏప్రిల్ 09,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామంలో ఇది స్తంభాలకు, వైర్లకు మొక్కల తీగలు అల్లుకొని ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. స్తంభాల వైర్లకు పచ్చని తీగలు ఎగబాకి వైర్లు స్తంభాలు కనిపించనంతగా ఉన్నాయి. ఈదురుగాలులు వీచే సమయంలో ఇవి ప్రమాద తీవ్రతను పెంచుతాయని గ్రామస్తులు చెబుతున్నారు. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకొని పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.

# ఇండ్ల మధ్యన ప్రమాదకరంగా నీటి ట్యాంక్

**వెల్దండ,ఏప్రిల్ 09,మన సాక్షి :**



వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నీటి ట్యాంక్ ఇండ్ల మధ్యన ప్రమాదకరంగా, నివాస గృహాల మధ్యలో నిర్మించడంతో చుట్టుపక్కల వారి ఇళ్లకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ లోకి నీరు నిండినప్పుడు కిందికి పడడంతో పాటు లీకేజీ అవుతుందని, ట్యాంక్ పై నుంచి వచ్చే నీరు పక్కనే ఉన్న గృహాల మీద పడటంతో ఇండ్ల పునాదులు నీటితో నాని కూలిపోయే పరిస్థితి పొంచి ఉందంటున్నారు. ట్యాంకు ఏ క్షణాన కూలి చుట్టుపక్కల గృహాల మీద పడుతుందోనని , ప్రతిరోజు నిద్రలేని రాత్రితో భయభయంగా గడుపుతున్నామని చుట్టుపక్కల గృహాల వారు పకాడీ కృష్ణయ్య, పోలే చక్రవర్తి, కొమ్ము పర్వతాలు, పోలే పెద్దయ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పీఆర్ ఏ ఈ అందించి నీటి ట్యాంకును తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.